నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
02 ఆదివారం, జూన్ 2024 పేజీలు: 08

# ఎన్నికల కౌంటింగ్‌లో ఎలాంటి హింసకు తావివ్వరాదు

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్



రాయచోటి, మేజర్‌న్యూస్ : ఎన్నికల కౌంటింగ్‌లో ఎలాంటి హింసకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి కావాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు శాంతి భద్రతల పరిరక్షణపై రిటర్నింగ్ అధికారులు, డీఎస్పీలతో జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్పీ కృష్ణారావు తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ జూన్ 4వ తేదీ జరిగే ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎంతమందిపై బైండోవర్ కేసులు విధించారు, రౌడీ షీటర్ల పై ఎలాంటి చర్యలు చేపట్టారు తదితర 7లో




### స్పష్టమైన మెజారిటీ ఇవ్వని సర్వే సంస్థలు
### పార్టీల వారీగా ఎగ్జిట్ పోల్స్,,,
### నాయకులు కార్యకర్తల్లో తికమక
### హెూరాహెూరీ తప్పదని సంకేతాలు,,,
### ఎగ్జిట్ పోల్స్ పై ప్రజల్లో భిన్నాభిప్రాయాలు,,,



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: 2024 సార్వత్రికి ఎన్నికల విషయంలో మే 13న జరిగిన పోలింగ్ తర్వాత నువ్వు ఒకటవ తేదీన విడుదలైన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను వివిధ సర్వే సంస్థలు విడుదల చేసిన తీరు, అందులో వారు ఇచ్చిన సీట్ల సమాచారం, ఎవరు అధికారంలోకి వస్తారో అని చెప్పిన తీరు చూస్తుంటే ఇవి ఎగ్జిట్ పోల్సా లేక ఎగ్జిట్ ఫాల్స్ అని పలువురు చమత్కరిస్తున్నారు. ఎందుకంటే ఎగ్జిట్ పోల్స్ నీ వెలువరించిన వివిధ సర్వే సంస్థలలో కొందరు వైసీపీకి అనుకూలంగా, మరికొందరు టిడిపికి అనుకూలంగా ఇవ్వడంతో ప్రజలు మాత్రం తికమక పడుతున్నారు. 25 పార్లమెంట్ సీట్ల విషయంలోనూ, 175 అసెంబ్లీ సీట్ల విషయంలోనూ ఒక్కొక్క సర్వే సంస్థ ఒక్కో పార్టీకి మెజారిటీ కట్టబెట్టడంతో అసలు ఎవరు గెలుస్తారో ఎవరు వాడుతారు అర్థంకాని పరిస్థితి ఏర్పడిందని పలువురు నాయకులు కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నారు. ఎగ్జిట్ పోల్స్ ను చూస్తే హెూరాహెూరీ 8 లో

# మూడంచెల భద్రతతో కౌంటింగ్ ఏర్పాట్లు

### నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
### జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, కౌంటింగ్ ఎన్నికల అధికారి, కలెక్టర్ వి విజయ్ రామరాజు




కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్ జూన్ 1: పటిష్టమైన భద్రతా బలగాల మధ్య.. కౌంటింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. శనివారం కడప రిమ్స్ సమీపంలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, జేసీ గణేష్ కుమార్, నగర కమిషన్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్.. కౌంటింగ్ కేంద్రంలో ఏయే ఫ్లోర్లలో ఏయే నియోజకవర్గ కౌంటింగ్ టేబుళ్లు, వాహనాల పార్కింగ్, కమ్యూనికేషన్ రూమ్, మీడియా కేంద్రం తదితరాల ఏర్పాటు స్థలాలను, సూచిక బోర్డులు ఏర్పాటు, కౌంటింగ్ హాలు లోకి ప్రవేశించేందుకు అధికారులు, సిబ్బంది, ఏజెంట్లకు విడివిడిగా బారికేడింగ్ ఏర్పాటు తదితరాలను పరిశీలించి.. సంబంధిత నోడల్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. కౌంటింగ్ హాలులో ఓట్ల లెక్కింపు సజావుగా, సౌకర్యవం తంగా జరిగేలా సెటప్ చేయడం జరిగిందన్నారు. ఏ చిన్నపాటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ సుధాకర్, అడిషనల్ ఎస్పీ కృష్ణారావు, కడప రిటర్నింగ్ అధికారి మధుసూదన్, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య ప్రైవేట్ పరం- మద్యం ప్రభుత్వ పరం...!

### ఆదాయం కోసం అరులు చాస్తున్న ప్రభుత్వ విధానాలు




బద్వేలు మేజర్‌న్యూస్: అక్షరం అన్నం పెడుతుంది సమకాలికంగా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుంది. ఈఅంశం అధికారులు నేతలు అందరికీ తెలిసిన విషయమే మానవ వనరుల అభివృద్ధిలో భాగంగా విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దడం ద్వారా సామాజిక కుటుంబ వ్యవస్థ ప్రజా పరిపాలన దేశ అభివృద్ధి తదితర అంశాలు ముడిపడి ఉంటాయని విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న అతి చిన్న దేశమైన ఇజ్రాయిల్ వంటి దేశాలు శాస్త్ర సాంకేతిక రంగంలో రక్షణ ఏఐ టెక్నాలజీ ఐటీ రంగంలో అంతరిక్షానికి బాటలు వేస్తుంటే స్వార్థ ప్రయోజనాలు సంకుచిత రాజకీయాలతో అక్షరాన్ని అంగడి సరుకు చేసి ప్రైవేటు కబంధహస్తాలలో పెట్టిన ప్రభుత్వం మద్యం వ్యాపారాన్ని మాత్రం చంక నెక్కించుకుని ప్రజా ఆరోగ్యంతో ఆటలాడుకుంటూ ఖజానా నింపుకుంటుందనేది కటోర సత్యం ఒకప్పటి ప్రభుత్వాలు ఆదేశిక సూత్రాలను అనుసరించారో ఏమోగానీ మద్యాన్ని కేవలం అన్ని సొమ్ము చేసుకునేవారు ప్రస్తుత ప్రభుత్వాలు మటుకు బినామీల ద్వారా మద్యాన్ని తయారు చేపిస్తూ నాసిరకం కిక్కుతో ప్రజల కాలేయాలకు బొక్క పెడుతుందని మద్యం ప్రియులు వాపోతున్న తాగుబోతుగా తలుస్తూ వారి వాదనను పట్టించుకునే నాధుడే కరువయ్యారు. సామాజికంగాఆర్థికంగా శారీరకంగా పతనం అవుతూ మద్యం మహమ్మారి కోరల్లో చిక్కి చావుకు దగ్గరవుతున్న మందు ప్రియులు మాత్రం అంతా తమ తలరాత అనుకుంటూ ప్రభుత్వ ఖజానాకు తమ వంతు ఆర్థిక సహాయాన్ని క్రమం తప్పకుండా అందిస్తున్నారు ప్రభుత్వ పాఠశాల అని గర్వంగా బోర్డులు పెట్టి పాఠశాలలు నిర్మించడానికి బదులు ప్రభుత్వ మద్యం దుకాణం మంటూ పోస్టర్లు వేసి సారా వ్యాపారం చేసే నేతలకు లేని సిగ్గు మాకెందుకు అనుకుంటూ ఎక్సైజ్ శాఖ రాబడి లెక్కించుకుంటూ వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వానికి పంపిస్తూ ఆత్మవంచన చేసుకుని మరి ఉద్యోగాలు చేస్తున్నారు. రాష్ట్రస్థాయి పరీక్షలలో ఉత్తీర్ణులై 4లో

## భక్తిశ్రద్ధలతో శ్రీ హనుమజ్జయంతి వేడుకలు



ఒంటిమిట్ట మేజర్ న్యూస్.01 శ్రీ హనుమజ్జయంతి సందర్భంగా మండల కేంద్రమైన ఒంటిమిట్ట లోని పురాతనంగా చెరువు కట్ట పై వెలిసిన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో శనివారం వేకువ జామున ఆలయ అర్చకులు ఏలేశ్వరం. గురుస్వామి శర్మ శ్రీ వీరాంజ నేయ స్వామి మూల విరాటు కు ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేకువజామున స్వామి వారికి పురుష సూక్త, శ్రీ సూక్త, మన్య సూక్త ప్రకారంగా శాస్త్రోక్తంగా పంచా మృత అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలతో, పూల మాలలతో అలంకరించారు. అనంతరం భక్తులకు ఆలయ ప్రవేశం కల్పించడం జరిగింది. భక్తుల ఆధ్వర్యంలో స్వామివారికి సహస్ర నామ, అష్టోత్తర ఆకు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మండలానికి చెందిన ప్రజలందరూ జయంతి సందర్భంగా వీరాంజనేయ స్వామిని దర్శించి అర్చకులు స్వామి వారికి నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొని వారి వారి గోత్రనామాలతో వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి హనుమత్ నామాలతో సంకీర్తనలతో పరవశించి పోయారు. ఈ సందర్భంగా ఆలయమంతా భక్తుల తో కిటకిటలాడింది. శ్రీ కోదండ రామాలయానికి అభిముఖంగా వెలిసిన సంజీవరాయ స్వామి దేవస్థానంలో, పెద్దకొత్తపల్లి గ్రామం లో వెలిసిన ఆంజ నేయ స్వామి ఆలయంలో, నర్వకాటి పల్లి గ్రామంలో వెలిసిన ఆంజనేయ స్వామి ఆలయంలో నడింపల్లి గ్రామం మంగంపేట ప్రధాన రహదారిలో వెలిసిన బాలాంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నిర్వాహకులు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారు.

## డాక్టర్ ఎస్.కె.బాషా జన్మదిన వేడుకలు

### ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో సంబరాలు



మదనపల్లె, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు డాక్టర్ ఎస్.కె.బాషా జన్మదిన వేడుకలు శనివారం మదనపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపు కున్నా రు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి,పూలమాలతో ఆయనను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో డాక్టర్ ఎస్.కే.బాషా పాత్ర అమోఘమన్నారు. ఆయన సేవలను గుర్తించి పార్టీ అధిష్ఠానం ఆయనను మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించిందన్నారు.ఆ పదవికి ఆయన వన్నె తీసుకొచ్చారని కొనియాడారు.అంతేకాకుండా కవిగా తన గళంతో ప్రజలను మంత్రముగ్ధులను చేశారని కితాబునిచ్చారు.ఆయన రచించిన నాత్ గ్రంథం ఎంతో ప్రాచుర్యం పొందిందని గుర్తు చేశారు. నిరంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తున్న డాక్టర్ ఎస్.కే.బాషా భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఆయన మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం డాక్టర్ ఎస్.కే.బాషా మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మీనాకుమారి, సోమశేఖర్, గుర్రంకొండ మండల అధ్యక్షులు సమీరుద్దీన్, అన్వర్, మహ బూబ్ పీర్, మొహమ్మద్ అలీ, అల్లాబక్ష్, ఖాసీం, ఈశ్వరమ్మ, శరత్ కుమార్ రెడ్డి, నాగరాజు, మస్తాన్, షాజహాన్ బాషా, సయ్యద్, సోనూ పాల్గొన్నారు.

## మదనపల్లెలో మూడు ట్రాక్టర్లు సీజ్



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక ను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు సెబ్ సీఐ రమేష్ రెడ్డి తెలిపారు. మదనపల్లె బెంగుళూరు రోడ్డు లోని చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ నుంచి పట్టణానికి ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే సిబ్బందితో వెళ్లి ఇసుకను తరలిస్తున్న నక్కలదిన్నెకు చెందిన రాజా నాయక్, వినోద్, సతీశ్ ట్రాక్టర్లు సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు.

## ముగిసిన హనుమజ్జయంతి వేడుకలు

### ఆలయ చైర్మన్ క్రిష్ణ తేజ, నిర్వహణాధికారి ముకుందారెడ్డి

చక్రాయపేట మేజర్ న్యూస్: రాయలసీమలో ప్రసిద్ధ గాంచిన శ్రీ గండి వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం గండి క్షేత్రంలో శ్రీశ్రీశ్రీ హనుమ జ్జయంతి మహోత్సవాలు గత 29 వ తేదీ నుంచి జూన్ 1వ తేదీవరకు అత్యంత వైభవంగా నిర్వహించారు ఆలయ చైర్మన్ ,పాలక మండలి సభ్యులు కావలి క్రిష్ణ తేజ , కమీషనర్ అండ్ కార్యనిర్వహణా ధికారి అలవలపాటి ముకుందారెడ్డి ఆలయ ప్రధానార్చకులు కేసరి స్వామిలు గత నాలుగు రోజులుగా జరిగిన హనుమజ్జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ కడప జిల్లా చక్రాయ పేట మండలం పరిధిలో మారెళ్ళ మడక గ్రామంలో వెలసిన ఈ గండి ఆంజనేయ స్వామి ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుం దని చెప్పారు. ఈ ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారని అన్నారు ఈ ఉత్సవాల్లో భాగంగా గత 29 వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ, అనుజ్ఞ, విష్వక్సేన ఆరాధన వాసుదేవ పుణ్యా వాచనం, రక్షా బంధన ధారణ, ఋత్విక్ వరుణం,మృత్సం గ్రహణం,వాస్తు హోమ గోష్టి జరిగిందని చెప్పారు ఇందులో భాగంగా గత 30 వతేదీ ఉదయం 9 గంటలకు వేద పారాయణం, యాగశాల ప్రవేశం, ద్వారా తోర ణం, ఆరాధన అగ్ని ప్రతిష్ఠ హోమం, మూల మంత్ర హవణం ,సోమ కుంభ ఆవహన,స్నపన తిరు మంజనం, లఘు పూర్ణాహుతి, గోష్టి తీర్థ ప్రసాద వినియోగించడం జరిగిందన్నారు అదే రోజు సాయంత్రం త్రికాలఆరాధన, సుందర పారాయణం, హోమం లఘు పూర్ణాహుతి గోష్టి నిర్వహించామన్నారు 31వతేదీ ఉదయం 9 గంటలకు త్రికాలఆరాధన , చతుస్థానార్చన, మన్యు సూక్త హోమం, మూల మంత్ర హోమం,స్నపన తిరు మంజనం, లఘు పూర్ణాహుతి గోష్టి చేయడం జరిగిందని చెప్పారు అదేవిధంగా గత 1వతేదీ ఉదయం 7 గంటలకు త్రికాల ఆరాధన ,పంచ సూక్త హోమం ,మన్యు సూక్త హోమం, ఆంజనేయ స్వామి మూల మంత్ర హోమం, సుదర్శన హోమం, మహా పూర్ణాహుతి,సోమ కుంభ ఉద్వాసన, మహా సంప్రోక్షణ, గోష్టి తీర్థ ప్రసాద వినియోగించడం జరిగిందన్నారు ఈ ఉత్సవాల్లో భక్తులు విరివిగా పాల్గొని స్వామిని దర్శించుకున్నారని తెలిపారు

## హనుమాన్ జయంతి వేడుకలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కొరముట్ల





రైల్వే కోడూరు మేజర్ న్యూస్ శనివారం రైల్వేకోడూరు మండలంలోని ఎస్ కొత్తపల్లిలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 4న ఎన్నికల ఫలితాలలో భాగంగా తనకు విజయ అవకాశాలు మెండుగా ఉండాలని ఉద్దేశంతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను గ్రామస్తుల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మరల ప్రజలు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి పట్టం కట్టనున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో సామాన్యులకు,పెత్తందారులకి జరిగే పోరాట ఎన్నికలలో తప్పక రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వైపే మొగ్గు చూపారని అన్నారు. దాదాపు పోలింగ్ రోజున చీకటి పడిన బార్లల్లోనే నిలబడి ఓట్లు వేసిన సందర్భం ఎంతో గొప్ప విషయమని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు కుట్రలో కుయుక్తులతో ఎన్నికల పన్నాగం ఎన్నో ఆటంకాలు ఏర్పాటు చేసిన ప్రజలు అభివృద్ధివైపే మొగ్గు చూపారని ఆయన అన్నారు. అభివృద్ధి సంక్షేమం అనే రెండు మార్గాలను రాష్ట్ర ప్రజలు ఎంచుకున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ జయంతి రోజున ఆయన ఆంజనేయ స్వామితో మనసులోని మాటను ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. రైల్వేకోడూరు మండలంలోని పలు దేవాలయాలలో హనుమంతుని జయంతి సందర్భంగా ఉదయం నుంచి భక్తులు దేవాలయాలకు పోటీత్తారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆదాం, కొత్తపల్లి రాజా, కిషోర్, తోపాటు సర్పంచులు ఆనాల కవిత చంగల్ రెడ్డి, ధొమ్మరాజు సుబ్రహ్మణ్య రాజు, కృష్ణారెడ్డి, రాజారెడ్డి రమణారెడ్డి వైసీపీకి చెందిన ప్రముఖులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.సోమవారం ఉదయం నుండి స్వామివారిని దర్శించుకోవడానికి ఆంజనేయస్వామి ఆలయాల వద్ద భక్తులు బారులు తీరారు. మండలంలోని అన్ని ఆలయాల వద్ద పండుగ వాతావరణం సంతరించుకుంది.విద్యుత్ దీప అలంకరణ, పుష్ప అలంకరణలతో ఆంజనేయ స్వామి ఆలయాలు శోభాయమానంగా వెలిగిపోతున్నాయి. ముఖ్యంగా నీరుగట్టువారి పల్లె,చౌడేశ్వరీ సర్కిల్ వద్ద గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు జరిగాయి. ఇందులో భాగంగా స్వామి వారిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి విశేషపూజలు నిర్వహించారు. అనంతరం వేలాది మంది భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ గావించారు. స్వామి వారి ఊరేగింపు కన్నుల పండుగలా సాగింది. ఖాద్రి కళా విభావరి ఆర్కెస్ట్రా, గిరిగిల నృత్యం,బళ్లారి డ్రమ్స్,బ్యాండ్ సెట్ తదితర వాయిద్యాల నడుమ పురవీధుల్లో స్వామివారు విహరించారు.ఆలయ అలంకరణ, అన్నదానం ఇతర కార్యక్రమాలకు సహకరించిన ఇతలను ప్రత్యేకంగా సన్మానించి,స్వామి వారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు.పట్టణంలోని ప్రముఖులు,ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. స్వామివారి దర్శనం కోసం విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని వసతులు కల్పించారు.

## శనీశ్వరుడికి ప్రత్యేక పూజలు

### మొక్కులు తీర్చుకున్న ఎన్డీఏ కూటమి నేతలు



సిద్దవటం,మేజర్ న్యూస్ కడప చెన్నై జాతీయ రహదారి కనుమలోపల్లి సమీపాన ఉన్న శ్రీ మందగిరి శనేశ్వర ఆలయంలో శనివారం ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడాలని రాజంపేట నియోజకవర్గం నుండి ఎన్డీఏ కూటమి అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాల సుబ్రహ్మణ్యం అఖండమైన మెజార్టీ తో గెలుపొందాలని శనివారం మందగిరి శనీశ్వర ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గుడి ఆవరణంలో స్వామి వారికి ముక్కుగా టెంకాయలు కొట్టారు. కూటమి నేతలు మాట్లాడుతూ రానున్నది కూటమి ప్రభుత్వమేనని ఇటు రాష్ట్రంలో అటు దేశంలో కూట మి ప్రభుత్వా లు ఏర్పడతాయని వారన్నారు ఈ కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్త రామ చంద్రయ్య, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నాగమునిరెడ్డి, మాజీ తెలుగు యువత ఉపాధ్యక్షులు కుప్పాల వెంకటసుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ నేత కాడే చెంచయ్య నాయుడు, మల్లు వెంకట సుబ్బారెడ్డి, గంజి సుబ్బరా యుడు ఎన్ఆర్ఐ చంద్ర, రాజంపేట నియోజకవర్గ యువ నాయకుడు దారపునేని రాజేష్ నాయుడు (రాజా ) మాజీ సర్పంచ్ రాజశేఖర్ యాదవ్, పొట్ట శివ, తెలుగు యువత ఉపాధ్యక్షులు నాగభూషణం పార్లమెంట్ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు జింక శివ, బండి ఓబులేసు ఎద్దుల శ్రీనివాసులు మిట్టపల్లి శివ సుబ్బరాయుడు బిజెపి మండల కార్యదర్శి భాస్కర్ రెడ్డి తదితర ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లెల్లో ప్రశాంతంగా ఉండాలి : ఎస్సై పెద్ద ఓబన్న



సిద్దవటం మేజర్ న్యూస్ గ్రామాల్లో కౌంటింగ్ సమయంలో అల్లర్లు చేస్తే ఎవరిని ఉపేక్షించనని సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్న హెచ్చరించారు. సిద్దవటం మండలంలోని కడపాయ పల్లి హరిజనవాడ, లింగంపల్లి గ్రామాల్లో శనివారం నాకాబందీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ కౌంటింగ్ తర్వాత బైక్ ర్యాలీలు, టపాసులు పేల్చడం నిషేధమన్నారు. గ్రామా ల్లో ప్రశాంతంగా ఉండాలని, గొడవలు జరిగితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు.

# అన్నమాచార్య ఈఈఈ అధ్యాపకునికి డాక్టరేట్ ప్రధానం



రాజంపేట,మేజర్ న్యూస్ అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ విభాగంలో అధ్యాపకులుగా పనిచేస్తున్న పాపుగారి భాస్కర ప్రసాద్‌కి జెఎన్‌టియు, అనంతపురం వారిచే పీ.హెచ్.డీ ప్రధానం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవీ నారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్రూమెంట్ ఆఫ్ డైనమిక్ బిహేవియర్ ఆఫ్ సింగిల్ పేజ్ ఇండక్షన్ మోటార్ విత్ రెనివబుల్ ఎనర్జీ సోర్సెస్ ఫెడ్ రీబూస్ట్ కన్వర్టర్ విత్ డిఫ్రంట్ కంట్రోలర్స్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ ప్రధానం జరిగిందని, ఈయన డాక్టర్ ఎం పద్మలలిత, ఈఈఈ విభాగాధిపతి, అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల డాక్టర్ పి సుజాత, ప్రొఫెసర్, డైరెక్టర్ ఫారెన్ అఫేర్స్ అండ్ అలమ్నీ మేటర్స్, జే.ఎన్. టీ.యు అనంతపురం వారి ఆధ్వ ర్యంలో ఈ పీహెచ్.డీ చేయడం జరిగిందని ప్రిన్సి పాల్ వెల్లడించారు. వీరి పరిశోధన వల్ల పవన సౌర విద్యుత్‌ను లోడ్‌కు ఏ విధంగా కంట్రోల్ చేయాలో తెలుసుకోవచ్చని డాక్టరేట్ పొందిన పాపుగారి భాస్కర ప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, చైర్మన్ డాక్టర్ సి రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ చొప్పా యల్లారెడ్డి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ ఎం పద్మలలిత, అధ్యాపక బృందం భాస్కరప్రసాద్‌ను అభినందించారు.

# హనుమాన్ జయంతి వేడుకలు

ములకలచెరువు, మేజర్ న్యూస్: ములకలచెరువు మండలంలోని కనుగొండ, పెద్దపాలెం, సోంపల్లి, ఏడుమడకలపల్లిలో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం భక్తిశ్రద్ధలతో ఆల యంలో ఉదయం నుంచే స్వామి వారికి అభిషేకాలు, ఆకు పూజలు నిర్వహించి వివిధ రకాల పూలతో స్వామివారికి అలంకరించి ఘనంగా నిర్వహించారు. ఆలయలలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశా రు. ఆలయాలకు సమీప గ్రామాల ప్రజలు,భక్తులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.



# ఘనంగా హనుమాన్ నగర సంకీర్తన



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక వృషభాచలేశ్వర స్వామి భక్త మండలి ఆధ్వర్యంలో హనుమాన్ నగర సంకీర్తన ఘనంగా నిర్వహించారు. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా కవి డ్యాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో రామ, లక్ష్మణ, సీత, హనుమంతుని వేషధారణలతో భక్తులను ఆకట్టుకుం దారు. చిన్నారుల చేసిన కోలాటం నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమం లో భక్త మండలి సభ్యులు వెంకటేష్, సత్యన్న, రామ్మోహన్, దొంతువీరయ్య, రామాంజనేయులు, కవి వరప్రసాద్‌రావు, బిజెపి నాయకులు గాలి హరి ప్రసాద్, సుస్మా, ప్రసాద్ రెడ్డి, పవన్, టీడీపీ నాయకుడు వీరభద్ర భక్తులు పాల్గొన్నారు.

# రైతులకు వేరుశనగ విత్తన కాయలు పంపిణీ



ములకలచెరువు, మేజర్ న్యూస్ : ములకలచెరువు మండలంలోని పాత ములకలచెరువు, మద్దినాయునిపల్లి పంచాయతీలలో ప్రతి రైతుకు ఖరీఫ్ వేరుశెనగ విత్తన కాయలు స్థానికంగా గల రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ కార్యక్రమం ముమ్మరం చేసినట్లు వ్యవసాయ అధికారి ఏడి దీక్ష కుమారి తెలిపారు. శనివారం మండలంలోని రైతు భరోసా కేంద్రలలో రైతు లకు వేరుశనగ సబ్సిడీ విత్తన కాయలు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రిజిస్టర్ చేసుకున్న రైతులకు విత్తన కాయలు పంపిణీ జరుగుతోందని రైతులు తమ పాసుబుక్కుల ద్వారా పర్మిట్లు పొంది విత్తన కాయలు పొందాలన్నారు. విత్తన కాయలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏడాది ఖరీఫ్ సీజన్లో ముందస్తు వర్షాలు కురుస్తు న్నందున రైతులు పొలాలు దుక్కి పనులు ముమ్మరం చేయాలన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో పోలప్ప, ఏవో లీలా కుమారి, పంచా యతీలోని రైతులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలో హనుమజ్జయంతి ని స్థానిక ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మండ లంలోని గోపిదిన్ని కొత్తపల్లి, కోటకొండ, గుండ్లపల్లి, కన్నెమడుగు, కోసువారి పల్లి, కుక్కరాజుపల్లి, రెడ్డి కోట, ఎద్దుల వారి పల్లె, పంచాలమర్రి, జుంజుర పెంట, కొట్టాల పంచాయతీలలోని ఆంజనేయస్వామి ఆలయాలలో స్వామి వారికి ఆకు పూజ, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు, సహస్ర నామార్చన,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామనామ సంకీర్తన లతో బాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద పెద్ద ఎత్తున ప్రసాదాలు పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

# ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

సిద్దవటం మేజర్ న్యూస్ సిద్దవటం మండలం జంగాలపల్లి గ్రామ పంచాయతీ కమ్మ పాలెం గ్రామ సమీపాన వెలసిన ఆంజనేయ స్వామి గుడి లో హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వ హించి అభిషేక కార్యక్రమాలు చేశారు అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసా దాలు అందజేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజక వర్గ యువ నాయకులు దారపునేని రాజేష్ నాయుడు (రాజా) స్థానిక యువ కులు అయ్యప్ప నాయుడు నాగభూషణం నాయుడు, గ్రామ ప్రజలు మహిళలు పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈనెలాఖరులోగా రాజీనామా చేయనున్న కార్పొరేషన్ చైర్మన్లు

పీలేరు మేజర్ న్యూస్ రాష్ట్రవ్యాప్తంగా ఎంపీ ఎమ్మెల్యేల ఫలితాలు ఈనెల 4వ తేదీన ఎన్నికల అధికారి ప్రకటించనున్నారు. ఫలితాలు వెల్లడితో వైసిపి అంటే టిడిపి కే ఎక్కువ సీట్లు రానున్నాయని అందరు భావిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే అవకా శాలు ఉన్నాయి. ఒకవేళ జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితే ప్రస్తుతం ఉన్న కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు తప్పనిసరిగా రాజీనామా చేయ వలసి ఉంది. ఎంపీ ఎమ్మెల్యేల పదవీకాలం ఐదు సంవత్సరాలు అయితే కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు పదవులు మూడు సంవత్సరాలు మాత్రమే ఎన్నికల సమ యంలో పార్టీ అభ్యర్థులు గెలవడానికి కార్యకర్తలు కీలక పాత్ర వారి సహాయాన్ని సహకారాన్ని మరచిపోకుండా ఉండటానికి కార్యకర్తల స్థాయిని బట్టి కార్పొరేషన్ చైర్మన్లు, వైస్ చైర్మన్‌ల డైరెక్టర్ పదవులను ఇస్తున్నారు ఇందులో దేవస్థానం, వక్ఫ్ బోర్డ్, మైనారిటీ, ఆర్టీసీ, పౌరసర ఫరాల శాఖ, అసైన్మెంట్ కమిటీ దేవాదాయ శాఖ, గృహ నిర్మాణం, గనులు, రాష్ట్ర గిడ్డం గులు, టెలికాం, రైల్వే బోర్డ్, ఉర్దూ అకాడమీ, సాంస్కృతిక శాఖ, పర్యాటక శాఖ, యూనివర్సిటీలో, బ్రాహ్మణ, బలిజ , కాపు కార్పొరేషన్లు హజ్ కమిటీ, తెలుగు అకాడమీ, వ్యవసాయం మార్కెటింగ్ శాఖ, వ్యవసాయ సహకార సంఘం శాఖ, వంటి వాటిని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పదవు లు ఇస్తున్నారు. పదవులు దక్కించుకున్న వారు జీతభత్యాలతో పాటు వారి రక్షణ కొరకు గన్ మ్యాన్‌లను ఇస్తున్నారు. ఈ పదవులను అడ్డం పెట్టుకుని అధికారులను బెదిరించటం, వారిని బదిలీ చేయించడం జరుగుతున్నది. వారి కి వచ్చి జీతభత్యాలు కాక అనధికారికంగా మూడు సంవత్సరాల కాలంలో లక్షలాది రూపాయలు సంపాదించడం ఆనవాయితీగా వస్తున్నది. ఇది ఇలా ఉండగా మంత్రివర్గం ఏర్పాటు తర్వాత శాసనసభ్యుల ఎన్నికకు సహకరించిన కార్యకర్తలు ఇప్పుడే తమకు ఏ ఏ పదవులు కావాలో నిర్ణయించుకుని వారి చుట్టూ తిరిగి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# దివ్యాంగులకు నిత్యావసరాల వితరణ



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: దివ్యాంగులు దైవసమానులని, వివిధ పర్వదినాలు, ఉత్సవాలలో సమాజంలో వెనుకబడ్డ అంగవికలురకు చేయూత నిచ్చేందుకు బ్రాహ్మణ సేవాసంఘం ఎల్లప్పుడూ ముందుందని, తమసంఘం పూర్వఅధ్యక్షులు, విశ్రాంత టెలికం డివిజనల్ ఇంజనీర్ బివి. సుబ్బారావు హనుమజ్జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పులివెందుల పట్టణంలో ఉన్న కొంతమంది నిరుపేద దివ్యాంగులకు నిత్యావసర సరుకులు అందించి చేయూతనందివ్వడం అభినందనీయమని, ఆయనను ఆదర్శంగా తీసుకొని మరింతమంది వికలాంగులకు సహాయసేవా కార్యక్రమాలు చేపట్టాలని పులి వెందుల బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సునీల్ కుమార్ శర్మ పేర్కొ న్నారు. నేడు హనుమజ్జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవన్‌లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సునీల్ కుమార్, సుబ్బారావుతో కలిసి హనుమంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం సుబ్బారావు సమకూర్చిన నిత్యావసర వస్తువులు వికలాంగులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, బ్రాహ్మణసేవాసంఘం అధ్యక్షులు సునీల్ కుమార్, పూర్వఅధ్యక్షులు బివి సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు శిరీష, నారాయణ మరియు వైభవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన హనుమజ్జయంతి వేడుకలు

## ఆలయ చైర్మన్ క్రిష్ణ తేజ, నిర్వహణాధికారి ముకుందా రెడ్డి





చక్రాయపేట, మేజర్‌న్యూస్: రాయలసీమలో ప్రసిద్ధ గాంచిన శ్రీ గండి వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం గండి క్షేత్రంలో శ్రీశ్రీశ్రీ హనుమజ్జయంతి మహోత్సవాలు గత 29వ తేదీ నుంచి జూన్ 1వ తేదీవరకు అత్యంత వైభవంగా నిర్వహించారు ఆలయ చైర్మన్ ,పాలక మండలి సభ్యులు కావలి క్రిష్ణ తేజ, కమీషనర్ అండ్ కార్యనిర్వహణా ధికారి అలవలపాటి ముకుందా రెడ్డి ఆలయ ప్రధానార్చకులు కేసరి స్వామిలు గత నాలుగు రోజులుగా జరిగిన హనుమజ్జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ కడప జిల్లా చక్రాయ పేట మండలం పరిధిలో మారెళ్ళ మడక గ్రామంలో వెలసిన ఈ గండి ఆంజనేయ స్వామి ఉత్సవాలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ ఉత్సవాలకు జిల్లా నలుమూలల నుంచే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారని అన్నారు ఈ ఉత్సవాల్లో భాగంగా గత 29 వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటలకు అంకురార్పణ, అనుజ్ఞ , విష్వక్సేన ఆరాధన వాసుదేవ పుణ్యావాచనం, రక్షా బంధన ధారణ ,ఋత్విక్ వరుణం,మృత్సం గ్రహణం,వాస్తు హోమ గోష్టి జరిగిందని చెప్పారు ఇందులో భాగంగా గత 30 వతేదీ ఉదయం 9 గంటలకు వేద పారాయణం, యాగశాల ప్రవేశం, ద్వారా తోరణం, ఆరాధన అగ్ని ప్రతిష్ట హోమం , మూల మంత్ర హవణం ,సోమ కుంభ ఆవహన,స్నపన తిరు మంజసం ,లఘు పూర్ణాహుతి, గోష్టి తీర్థ ప్రసాద వినియోగించడం జరిగిందన్నారు అదే రోజు సాయంత్రం త్రికాలఆరాధన,సుందర పారాయణం, హోమం లఘు పూర్ణాహుతి గోష్టి నిర్వహించా మన్నారు 31వతేదీ ఉదయం 9 గంటలకు త్రికాల ఆరాధన, చతుస్థానార్చన,మన్యు సూక్త హోమం, మూల మంత్ర హోమం, స్నపన తిరు మంజసం, లఘు పూర్ణాహుతి గోష్టి చేయడం జరిగిందని చెప్పారు అదేవిధంగా గత 1వతేదీ ఉదయం 7 గంటలకు త్రికాల ఆరాధన ,పంచ సూక్త హోమం, మన్యు సూక్త హోమం, ఆంజనేయ స్వామి మూల మంత్ర హోమం, సుదర్శన హోమం, మహా పూర్ణాహుతి, సోమ కుంభ ఉద్వాసన, మహా సంప్రోక్షణ, గోష్టి తీర్థ ప్రసాద వినియోగించడం జరిగిందన్నారు ఈ ఉత్సవాల్లో భక్తులు విరివిగా పాల్గొని స్వామిని దర్శించుకున్నారని తెలిపారు.

# అత్యంత వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని స్థానిక రోటరీ పురం లోని ఆంజనేయస్వామి గుడిలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం వేకువజామున నుండి పురోహితులు హనుమంతుడికి ప్రత్యేక అభిషేక, అర్చన, పూజ కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారికి అత్యంత ప్రీతి పాత్రమైన రోజు శనివారం అందునా హనుమాన్ జయంతి పండుగ కావడంతో స్వామివారి దర్శనానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మధ్యాహ్నం స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు వైసీపీ నాయకులు కడియాల లక్ష్మి నారాయణ మరియు కడియాల నాగ జనార్ధన అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరామ భక్త హనుమాన్ జయంతిని అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని. తమ వంతుగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆ అంజన్న ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రతి ఒకరు సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురు ప్రసాద్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



# ఒంటె వాహనంపై సంజీవరాయ స్వామి

## వెల్లాలలో హనుమ జయంతి వేడుకలు



రాజుపాళెం,మేజర్‌న్యూస్: త్రేతా యుగం నాటి చరిత్ర కలిగిన వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామి ఆలయంలో హనుమ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. శనివారం ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే శ్రీ సంజీవరాయ స్వామికి అభిషేకాలు,ఆకు పూజలు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా హనుమ జయంతి ఉత్సవాలు ఈ ఆలయంలో ప్రత్యేకత సంతరించుకుంటాయి. సాక్షాత్తు శ్రీ ఆంజనేయ స్వామి సంజీవిని పర్వత అన్వేషణలో ఈ ప్రదేశంలో కాసేపు ఆగారని చరిత్ర ఆధారంగా తెలుస్తుంది. ఇక్కడ కొలువై ఉన్న స్వామి వారు సంజీవరాయ స్వామి పేరుతో పూజలు అందుకుంటున్నాడు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం ప్రత్యేక అలంకరణలో ఒంటె వాహనంపై శ్రీ సంజీవరాయ స్వామి భక్తులకు దర్శనం ఇచ్చారు. మేళతాళాలతో స్వామి వారి గ్రామోత్సవం ఆలయ పురవీధుల గుండా సాగింది. శ్రీ సంజీవరాయ స్వామి అన్నదాన సత్రంలో ఇక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ బుక్క సముద్రం జగదీశ్వర రెడ్డి,కార్య నిర్వహణ అధికారి బి.వి నరసయ్య ఆలయ సీనియర్ అసిస్టెంట్ రామమోహన్ అర్చకులు భక్తులు పాల్గొన్నారు

# జిల్లా బహిష్కరణ అన్యాయం

## టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ఎన్నికల కమీషన్ పకడ్బందీ చర్యలు తీసుకుని వైఎస్సార్ పార్టీకి సహకరిస్తున్న పోలీస్ అధికారులపై చర్యలు తీసుకునేంత వరకు కొమ్ముకాసిన పోలీస్ అధికారులు ఇప్పటికీ వైఎస్సార్ పార్టీకి సేవ చేస్తున్నారని స్థానిక తెలుగుదేశం అభ్యర్థి నంద్యాల వరద రాజుల రెడ్డి అన్నారు. కడప జిల్లా పోలీస్ అధికారులు రౌడీలు అని జిల్లా బహిష్కరణ పేరుతో 21 మందిని బహిష్కరించారు.అందులో తెలుగుదేశం పార్టీ వాళ్లే అధికంగా ఉన్నారు.అయితే బహిష్కరణ విధించారు కానీ వాళ్ళు ఎక్కడికి వెళ్ళాలి.ఏదైనా లాడ్జిలో వుందామ మంటే తిండికి, లాడ్జీకి ఇతరత్రా ఖర్చులు భరించుకునే స్థితిలో లేరు..ఉన్నా వారికి లాడ్జిలో రూమ్స్ ఇవ్వరు.వేరే ప్రాంతాలకు చెందిన వారికి రూములు ఇవ్వకూడదని పోలీసులే ఉత్తర్వులు ఇచ్చారు.బంధువుల ఇంటికి వెళ్దామంటే కొత్తవాళ్లను వుంచుకున్నారని బంధువులపైనా ఇదే పోలీసులు కేసు నమోదు చేస్తారు.అలాంటప్పుడు వాళ్ళు ఎక్కడికి వెళ్ళాలి.వాళ్ళ వల్ల కౌంటింగ్ కు ఇబ్బంది జరుగుతుంది అనుకుంటే పోలీసులు వారికి కౌన్సెలింగ్ ఇవ్వచ్చు... అప్పటికి నమ్మకం లేకపోతే వాళ్ళను కౌంటింగ్ రోజు మరుసటి రోజు పోలీస్ స్టేషన్లలో పెట్టుకోవచ్చు. అంతేకాని వూళ్ళు వదిలి పొమ్మంటే ఎక్కడికి వెళ్ళాలి.పొమ్మనేది పోలీసులే వారికి ఇతర ప్రాంతాల్లో వసతి లేకుండా చేయడం కూడా పోలీసులే.ఇది మంచి పద్ధతి కాదు.ఇందుకు తాము అంగీకరించడం లేదు అని ఈ విషయమై ఎన్నికల కమీషన్ కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ సమావేశం లో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ డైరెక్టర్ కామిశెట్టి బాబు, రసూల్, టీడీపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్య ప్రైవేట్ పరం– మద్యం ప్రభుత్వ పరం...!

మొదటిపేజీ తరువాయి

ఉన్నత విద్యా ప్రమాణాలు కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులు పాఠాలు చెప్పాలన్న విద్యార్థులు లేక ఈగలు తోలుకుంటుంటే ఆరాకోర వసతులు వసతులతో నిబంధనలకు పూర్తిస్థాయి తిలోదకాలు ఇచ్చి నారాయణ శ్రీచైతన్య వంటి విద్యాసంస్థలు అక్షరాన్ని కార్పొరేట్ అంగళ్లో అమ్మి ప్రచార ఆర్భాటాలతో మార్కుల పోటీలో తమ తమ విద్యార్థులను ముందు వరుసలో నిలిపేందుకు ఆరాటపడుతుండగా మనోవికాసం నైతిక విలువలు దేశభక్తి వంటి ఉన్నత ప్రమాణాల ద్వారా విద్యా బోధన చేసే సర్కారీ బడులు రోజురోజుకు పతనావస్థకు చేరుకుంటున్నాయి దీనికి తోడు బతకలేక బడిపంతులు అనే నానుడి నుండి ఆసియా ఖండంలోనే భారతదేశం అత్యధిక జీతాలు ఇస్తున్న ఆకర్షణల మోజులో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు విద్యకు పట్టం కడుతున్నారని తెలిసి నిమ్మకు నీరెత్తిన విధంగా మిన్నకుండిపోయారు ఇంకా చెప్పాలంటే సదరు ప్రైవేట్ సంస్థల యాజమానులు ఎన్నికలలో గెలిచి చట్టసభలలో నిలచి శాసనాలు చేయడం చూస్తే రానున్న కాలంలో పేదవాడి విద్య పతనావస్థకు చేరి ధనవంతుల పిల్లలకు మాత్రమే అనే పరిస్థితి ఎంతో దూరంలో లేదనిపిస్తుంది విషయాన్ని సైతం అమృతంగా భ్రమింప చేసి అమ్మి సొమ్ము చేసుకోవడం అనే కిటుకు బాగా తెలిసిన ప్రజాస్వామ్య నేతలు దీర్ఘకాలిక శాశ్వత ఫలితాలను ఇచ్చే అక్షర జ్ఞానాన్ని ప్రజలకు దూరం చేసి తాత్కాలిక ఆనందాన్ని ఇచ్చే మద్యాన్ని ప్రోత్సహిస్తూ కాసులు లెక్కించుకోవడమే కాకుండా సదరు డబ్బుతో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని నిసిగ్గుగా చెప్పడం చూస్తుంటే పాలకులలో మార్పు రావడం అనేది అసాధ్యమైన అంశంగానే కనిపిస్తుంది.



# ఖరీఫ్ సాగుకి 1500 క్వింటాళ్ల వేరుశనగ కాయలు పంపిణీ

## మండల వ్యవసాయ అధికారి నాగప్రసాద్ వెల్లడి



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి మండలంలో ఇప్పటి వరకు 1500 క్వింటాళ్ల విత్తనపు వేరుశనగ కాయలు పంపిణీ పూర్తి చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి నాగ ప్రసాద్ తెలిపారు.శనివారం స్థానిక ఇండస్ట్రీయల్ ఎస్టేట్ నందు ఆర్బికే గోడౌనులో నిల్వచేసిన విత్తనపు కాయలను రైతులకు పంపిణి చేశారు.ఈ సందర్బంగా మండల వ్యవసాయ అధికారి నాగప్రసాద్ మాట్లాడుతూ 73 క్వింటాళ్లు కొత్తరకం లేపాక్షి విత్తనాలు రాగానే నమోదు చేసుకొన్న వారికి అందిస్తామని పేర్కొన్నారు.ఖరీఫ్ లో రైతులు వేరుశనగ పంట సాగులో మెలుకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.ప్రతి రైతు విత్తనాలు వేసే సమయంలో మొలక శాతం అధికంగా ఉండటానికిగాను విత్తనశుద్ధి మందును కలిపి వేసుకోవా లన్నారు. అదేక్రమంలో పంటలోకి బయట నుండి నష్టం కలిగించే పురుగులు లోనికి రాకుండ ఉండటం కోసం జొన్న,మొక్కజొన్న ఐదు సాళ్లు కంచె పంటగా వేసుకోవాలన్నారు. వేరుశనగ సాగులో నష్ట నివారణకు గాను అంతర పంటగా కంది,పెసలు, మినుములు, ఆముదం, వంటి వేసుకొంటే ఆదాయం గడించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎకరానికి మూడు టన్ను లు పశువులు ఎరుపు లేదా సేంద్రియ ఎరవు వేసుకొంటే భూమి సారవంతమై అధిక దిగుబడులు సాధించవచ్చునని చెప్పారు.విత్తనాలు సీడ్ డ్రిల్ల్ యంత్రం ద్వారా వేసుకొంటే ఖర్చు తగ్గి విత్తనాలు సరైన లోతులో సరైన పద్ధతిలో పడుతాయని సూచించారు.

## క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే ప్రాణాలు కాపాడవచ్చు



మదనపల్లె మేజర్ న్యూస్ : మనిషిలోని క్యాన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే వారి ప్రాణాలు కాపాడవచ్చని ప్రభుత్వ సర్వజన బోధనా స్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.ఎస్.రాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక జీటీహెచ్లోని డీఈఐసీ భవనంలో హెూమిబాబా క్యాన్సర్ ట్రైనింగ్సెంటర్, తిరుపతి ఎస్వీ మెడికల్ కాలేజీ నుంచి వచ్చిన ప్రొఫెసర్లు పలురకాల క్యాన్సర్ నివారణపై శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. డాక్టర్ రాజు మాట్లాడుతూ సర్వైకల్, రొమ్ము, నోటి క్యాన్సర్ల గురించి వివరించారు. క్యాన్సర్ సోకిన వెంటనే వాటి లక్షణా లను గుర్తించి వైద్యం అందిస్తే మనిషి ప్రాణాలు కాపడ వచ్చన్నారు. మొదటి దశలో బోధనాస్పత్రి వైద్యులకు క్యాన్సర్ నివారణపై శిక్షణ ఇస్తామని. రెండో దశలో ప్రాంతీయ వైద్యశాలలోని వైద్యులకు శిక్షణ ఇచ్చారు

# యర్రగుంట్ల వాసికి ఉత్తమ ఎంసీప అవార్డు

## విజయవాడలో అరుదైన సత్కారం



యర్రగుంట్ల మేజర్ న్యూస్ అంతర్జాతీయ ఈవెంట్స్ మేనేజర్స్ డే సంద ర్భంగా పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు దరియా సుజన్‌కుమార్‌కు ఆంధ్ర ప్రదేశ్ చాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ ప్రతిష్టాత్మక రాష్ట్ర ఉత్తమ ఎం సి మాస్టర్ ఆఫ్ సిరి మునిసి అవార్డుతో సత్కరించారు. అనంతరం విలేకరు లతో మాట్లాడుతూ యాంకర్‌గా మెజీషియన్‌గా ఉపాధ్యాయునిగా ఈవెంట్ మేనేజర్ గా గుర్తింపు తెచ్చి పెట్టాయన్నారు. సుజన్ కుమార్ జిల్లా రాష్ట్రంలోని అనేక ప్రభుత్వ కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా సేవలందించడమే కాకుండా ఈవెంట్స్ పరిశ్రమల్లో గణనీయమైన ప్రభావాన్ని చూపే అన్నారు. ప్రేక్షకులకు మరపు రాని అనుభవాలను సృష్టించడానికి ఇంద్రజాల కలలో ఆకర్షణీ ఏమ్సయింగ్ మిళితం చేసి బోధన పట్ల మక్కువ ఉచితమైన ఈవెంట్ మేనేజ్మెం ట్లలో నైపుణ్యంతో రంగంలో ఉన్న ప్రమాణాలను నెలకొల్పారు. అవార్డు కేవలం వ్యక్తి గత విజయ్ మాత్రమే కాదు, నా ప్రయాణంలో భాగమైన ప్రతి ఒక్కరికి సమిష్టి కృషికి ప్రతిబింబం అని అన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడాలలోను ముందుండాలి



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ : తంబళ్లపల్లె మండల కేంద్రంలో వాలీబాల్ కోచ్ మహమ్మద్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ కోచింగ్ క్యాంపు లోని క్రీడాకారులకు స్థానిక ప్రముఖులు (ఔత్సాహికులు) యూనిఫామ్ (క్రీడల) వితరణ చేసినట్లు తెలిపారు. శనివారం క్రీడా ప్రాంగణంలో జరిగిన కార్య క్రమంలో సమ్మర్ క్యాంపులో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు తంబళ్ల పల్లెకు చెందిన ఆర్.ఎం.పి డాక్టర్ మున్నా,బి బి జె ప్యూల్స్ భాష, నిజాం టెక్స్ టైల్స్ జహీర్, ఇండియన్ ఆయిల్ ఇలియాస్, నౌషీర్, స్టాంప్ రైటర్ మస్తాన్ లు యూనిఫామ్ దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వెనుకబడిన తంబళ్లపల్లి ప్రాంతంలో క్రీడాకారుల పట్ల వారి అభిరుచి కి అనుగుణంగా క్రీడలను ప్రోత్సహిస్తున్న కోచ్ మహమ్మద్ యూసఫ్ కృషి అభినందనీయమని కొనియాడారు. క్రీడాకారుల సైతం భవిష్యత్తులో చదు వుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కనపరిచి తమ బంగారు భవిష్యత్తుకు పునా దులు వేసుకోవాలని సూచించారు. కోచ్ యూసఫ్ మాట్లాడుతూ క్రీడాకారుల ను ప్రోత్సహించడానికి సహకరించిన ఔత్సాహకులకు కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో తంబళ్లపల్లె నుండి రాష్ట్రస్థాయికి క్రీడాకారులను తయారు చేయడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం దాతలను సీనియర్ క్రీడాకారులు పూలమాలలు, దుశ్శాలవులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు, సమ్మర్ కోచింగ్ క్రీడాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# హనుమాన్ విజయయాత్ర



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: అంగరంగ వైభవంగా వీర హను మాన్ విజయయాత్ర, శోభాయాత్ర. పులివెందుల పట్టణంలో పాత సంత మార్కెట్లో వెలిసిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. స్వామివారి దర్శనా నికి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. మధ్యాహ్నం ఆలయ నిర్వాహ కులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 5.30 నుంచి మొదలైన వీర హనుమాన్ విజయయాత్ర అధ్యంతం భజనలు సంకీర్త నలతో జై హనుమాన్ నామ స్మరణలతో ఆలయ వద్దనుండి పూలంగళ్ళ సర్కిల్, పాత గంగిరెడ్డి హాస్పిటల్, బంగారు అంగళ్ళ వీధుల గుండా తిరిగి ఆలయం వద్దకు చేరుకున్నది. కొత్త బస్టాండ్ ప్రక్కన గల శ్రీ ఆంజనేయ స్వామి గుడి వద్దనుండి 4 గంటలకు ప్రారంభమైన హనుమాన్ శోభాయాత్ర వందలాది భక్తులు తరలిరాగా జై హనుమాన్ జై జై హనుమాన్ అంటూ పాత గంగిరెడ్డి హాస్పిటల్, పూలంగళ్ళ మీదుగా వైయస్సార్ సర్కిల్ వరకు కొనసా గింది. మొత్తానికి పులివెందుల పట్టణంలో శనివారం ఆధ్యాత్మిక శోభ సంత రించుకుంది. ఎటు చూసిన కాషాయ రంగు జెండాలు, హనుమాన్ నామ స్మరణలతో పట్టణ పురవీధులు మార్మోగిపోయాయి.

## రోడ్డు ప్రమాదంలో రైతుకు తీవ్ర గాయాలు



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ రోడ్డు ప్రమాదంలో ఓ రైతు తీవ్రంగా గాయ పడ్డట్లు చౌడేపల్లె ఎస్ఐ ప్రతాప్ రెడ్డి తెలిపారు. మండలంలోని ముటుకు పల్లెకు చెందిన రైతు చలపతి పశుగ్రాసాన్ని బైకులో తీసుకుని ఇంటికి వస్తుండగా మార్గమధ్య లోని చింతతోపు వద్ద బైకుకు కుక్క అడ్డు రావడంతో అదుపు తప్పి కింద పడ్డాడు. బాధితున్ని కుటుంబీకులు 108 వాహనం లో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై చౌడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రాష్ట్రంలో కూటమి గెలుపు ఖాయం

## తొర్రివేముల మాజీ సర్పంచ్ ఎద్దుల రామాంజనేయులు

మైలవరం మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి తిరుగు లేని విజయం సాధిస్తుందని మైలవరం మండలం తొర్రి వేముల గ్రామానికి చెందిన, టిడిపి-బిజెపి కూటమికి చెందిన తొర్రివేముల మాజీ సర్పంచ్ ఎద్దుల రామాంజనేయులు సూర్య ప్రతినిధితో శనివారం మాట్లా డుతూ, జమ్మలమడుగు నియోజకవర్గంలో భారీ పోలింగ్ జరిగిం దని ప్రజలు స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని ఎన్డీఏ కూటమి అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డిపట్ల ప్రజలు మరింత ఆదరణ చూపడం జరిగినట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదినారాయణ రెడ్డి గెలిస్తే జమ్మల మడుగు ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని, ఆ దిశగా నియోజకవర్గ అభివృద్ధికి ఆదినారాయణరెడ్డి కృషి చేస్తారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో చంద్ర బాబు నాయుడు నాయకత్వంలో కూటమి అధికారంలోకి రావడం తథ్యమని, కడప పార్లమెంట్ ఎన్డిఏ కూటమి అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి భారీ విజయంతో గెలుస్తారని ఆయన స్పష్టం చేశారు. మైలవరం మండలంలో 2500 నుండి 3000 వరకు కూటమి అభ్యర్థి ఆదినారా యణ రెడ్డికి ఓట్లు రావచ్చని, నియోజకవర్గంలోని ఆరు మండలాలలో మొత్తం మీద 15,000 నుండి 20,000 రావచ్చని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఆకలి ఉన్న వాడికి అన్నం పెట్టే ఆశ్రమం



చిట్వేలి మేజర్ న్యూస్ : నారాయణ తపోవన అభయాంజ నేయ స్వామి ఆశ్రమం అనేక విశిష్టత లకు నిలయం అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి మండలంలోని అత్యంత క్రమశిక్షణ తో నడుచుకుంటూ దైవ కార్య క్రమాలకు కేంద్ర బిందువుగా నారా యణ తపోవన ఆశ్రమము విరాజిల్లు తుంది పండు ముసలివారికి ఆ ఆశ్రమం ఆశ్రయం కల్పిస్తూ ఆకలి అన్న వాడికి అక్కడ ఉన్న ఆశ్రమ నిర్వా హకులు పది నిమిషాల్లో అమృతం లాంటి భోజనాన్ని తయారుచేసి వారికి వడ్డిస్తారు నేడు హనుమాన్ జయంతి రోజున చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తండోప తండాలుగా పాల్గొని స్వామివారి భక్తికి కృపకు పాత్రులైనారు మధ్యాహ్నం పూట భారీ స్థాయిలో అన్నదాన కార్య క్రమం జరిగింది చరిత్రలో డొక్కా సీతమ్మ పేరు వినే ఉంటాము ఆ మీ ఇంటికి ఏ టైం లో వెళ్లిన కడుపునిండా అన్నం పెట్టి పంపేది ఆమెని ఆదర్శంగా తీసుకున్న ఈ ఆశ్రమ వాసులు ఆకలి అని ఆశ్రమానికి వెళ్ళిన ప్రతి ఒక్కరికి కూడా అన్నం పెడుతున్నారు అలాగే కరోనా సమయంలో కూడా ఎందరికో ఆశ్రయమిచ్చిన ఆశ్రమం ఇంకా అభివృద్ధి చెందితే పదిమందికి ఆకలి తీరు స్తారు కాబట్టి దాతలు ఎవరైనా ఆ ఆశ్రమానికి తమ తోచిన విధంగా దానం చేయవలసిందిగా ఆశ్రమ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# 185 మంది పోలింగ్ సిబ్బందికి రెండు ఇంక్రిమెంట్లు కట్

## కలెక్టర్ వి.విజయ్‌రామరాజు

కడప, మే 1 : ఎన్నికల పోలింగ్ విధుల్లో అలసత్వం వహించిన 185 మంది పోలింగ్ సిబ్బందికి రెండు ఇంక్రిమెంట్లను నిలుపుదల చేస్తున్నట్లు.. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణ ఎన్నికలు - 2024 కు సంబంధించి జిల్లాలో ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బంది.. మే 12, 13 తేదీల్లో పోలింగ్ విధుల్లో నిర్లక్ష్యం, అలసత్వం వహించి ఎన్నికల ప్రక్రియ ఆలస్యానికి కారకు లైన 185 మంది పోలింగ్ సిబ్బందికి ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951 సెక్షన్ -134 ప్రకారం వారి రెండు ఇంక్రిమెంట్లను నిలుపుదల చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సిబ్బంది అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మండలానికి చేరిన 50 శాతం పాఠ్యపుస్తకాలు



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండలంలోని పాఠ శాల విద్యార్థులకు ప్రభుత్వం అందించే విద్య కానుకలో భాగంగా విద్యార్థులకు సరఫరా చేయడా నికి 50శాతం ఉచిత పాఠ్యపుస్తకాలు అందాయని మండల విద్యాశాఖ అధికారులు శివప్రసాద్, వెంకటేశ్వర్లు సంయుక్తంగా శనివారం తెలియజేశారు. 43వేల పాఠ్యపుస్తకాలు సరఫరా చేయవలసి 50 శాతం మాత్రమే అందాయని అన్నారు. వీటన్నిటిని కూడా పాఠశాల ప్రారం భం సమయానికి పాఠశాలలకు చేరవేబడతాయని ఆయన తెలిపారు.

# పొగాకు వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలి

### ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రమేష్

కడప ఐటిఐ సర్కిల్, మేజర్‌న్యూస్: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఇన్చార్జి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాలమేరకు సమావేశం నిర్వహించారు ఇందులో ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రజలకు పిల్లలకు ఈ పొగాకు వాడడం వల్ల కలిగే నష్టాలు పొగాకు కంపెనీల వ్యాపార పద్ధతులు, పొగాకు మహమ్మారిపై పోరాడేందుకు డబ్ల్యూహెచ్వో ఏమి చేస్తుంది, ప్రజలు ఆరోగ్యం ఆరోగ్యకరమైన జీవన హక్కును పొందేందుకు ఏమి చేయాలి అనే విషయాలపై చర్చించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 1987లో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం ఏర్పాటు చేసి పొగాకు మహమ్మారి, దానివలన సంభవించే నివారించ తగిన మరణాలు వ్యాధిపై ప్రపంచ దృష్టి ఆకర్షించింది, పొగాకు వాడకం వలన క్యాన్సర్ వ్యాధులు, మెదడుకు సంబం ధించిన వ్యాధులు వస్తాయని అందువలన పొగాకు వాడకం అనగా సిగరెట్స్, బీడీలు, గుట్కా, సఫారీ, పాన్ పరాగ్ వంటివి చిన్న వయసు నుంచి వాడడం అరికట్టాలని, స్కూళ్లలోనూ, కాలేజీలోనూ, కమ్యూనిటీలోనూ ఈ విషయాన్ని ప్రజలకి అవగాహన కలిగించాలని కోరారు. ఈ సమావేశానికి డాక్టర్ రవి బాబు, రమేష్ రెడ్డి ఎస్ ఓ మనోరమ డిఎమ్ఓ వేణు గోపాల్ ఆశా డిస్టిక్ కో ఆర్డినేటర్, ఆర్ బిఎస్ కె రమణ, రమణమ్మ డిప్యూటీ డెమో, కుమారి హెచ్ ఈ విక్టర్ మనోహర్ ఫిజియో థెరపిస్ట్, సుమలత సోషల్ వర్కర్, శ్రీవాణి సోషల్ వర్కర్ పాల్గొన్నారు

# గ్రామాలలో అలజడులు సృష్టిస్తే జైలుకే

### ఎస్.ఐ. నాగమురళి




కలసపాడు మేజర్‌న్యూస్: కలసపాడు మండల ప్రజలకు 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాల దృష్ట్యా జూన్ నెల 1వ తేది నుండి 6 వ తేది వరకు ఎక్కడ కూడా గుంపులుగా ఉండరాదని, ముఖ్యంగా కిరాణ దుకాణాలు, టి స్టాల్ బంకులు, హెూటల్స్ తదితర వాటి వద్ద, మీ అవసరాలు తీర్చుకొని వెంటనే మీ ఇండ్లకు వెళ్ళవలెను, సదరు కిరాణ దుకాణాలు, టి బంకులు, హెూటల్స్ యజమానులు వారిని మీ వద్ద ఉంచు కోకుండా పంపించే బాధ్యత మనందరిపై ఉందని కలసపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ నాగమురళి పేర్కొన్నారు. శనివారం కలసపాడు పోలీస్ స్టేషన్ నందు విలేకరుల సమావేశంలో యస్ ఐ నాగమురళి మాట్లాడుతూ ఎటువంటి ఊరేగింపులకు గాని, మైక్ పర్మిసన్ గాని, డీజేలు పెట్టు కోవడం కాని మొదలగు వాటికి 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాల దృష్ట్యా జూన్ నెల 1 వ తేది నుండి 6 వ తేది వరకు ఎక్కడ కూడా గుంపులుగా ఉండరాదు, ముఖ్యంగా కిరాణ దుకాణాలు, టి బంకులు, హెూటల్స్ తదితర వాటి వద్ద, మీ అవసరాలు తీర్చుకొని వెంటనే మీ ఇండ్లకు వెళ్ళవలెను, సదరు కిరాణ దుకాణాలు, టి బంకులు, హెూటల్స్ యజమానులు వారిని మీ వద్ద ఉంచు కోకుండా పంపించేయాలని ఎటువంటి ఊరేగింపులకు గాని, మైక్ పర్మిసన్ గాని, డి.జెలు పెట్టుకోవడం కాని అనుమతి లేదు. ఈ ఆరు రోజులు సోషల్ మీడియా వేదికగా వున్న వాట్స్ యాప్, పేస్ బుక్ మొదలగు వాటిలలో విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా మెసేజ్, విడియోలు పోస్ట్ చేయరాదని,అలా చేసినయడల వారి పైన, గ్రూప్ అడ్మిన్‌ల పైన చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాని అడ్మిన్‌లు గ్రూప్‌లను ఎవరు మెసేజ్‌లు పోస్ట్ చేయకుండా లాక్ చేయ వలసింది గా కోరారు. జూన్ 4 వ తేదిన జిల్లా మొత్తం కర్ఫ్యూ వుంటుంది కనుక ఆ రోజు ఎవరూ కూడా బయటికి రాకూడదన్నారు. ఏ చిన్న సమస్య జోలికి వెల్లిన నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయబడును. కాబట్టి ఈ విషయలు అన్ని దృష్టిలో పెట్టుకొని ఈ వారం రోజులు సమన్వయము పాటించి పోలీసు వారికీ సహకరించ వలసిందిగా కోరుచున్నాము. కౌంటింగ్ ముగిసే వరకు జిల్లా మొత్తం కర్ఫ్యూ వుంటుంది కనుక ఆ రోజు ఎవరూ కూడా బయటికి రాకూడదు, ఒక వేల బయటికి వచ్చి కేకలు వేయడము కాని ఫైర్ క్రాకర్స్ కాల్చడం కాని చేసిన యడల, జూన్ 4వ తేదిన వ్యాపారస్తులు, దుకాణాదారులు, హెూటల్ యజమానులు, స్వచ్ఛదంగా షాప్ లు ముసివేయ వలసిందిగా కోరుచున్నాము, ఏ చిన్న సమస్య జోలికి వెల్లన నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయబడును. పై విషయలు అన్ని దృష్టిలో పెట్టుకొని ఈ వారం రోజులు సమన్వయము పాటించి పోలీసు వారికీ సహకరించ వలసిందిగా ఎస్సై నాగమురళి తెలిపారు .

# జూన్ 4 తర్వాత దేశప్రజల జీవితాల్లో వెలుగులు ఖాయం

### నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ ధీమా



మదనపల్లె,మేజర్‌న్యూస్ : మరో మూడు రోజులలో భారతదేశానికి మంచి రోజులు రాబోతున్నాయని,చీకటి రోజులు కనుమరుగై కొత్త పాలన వస్తుందనే ఆశాభావాన్ని మదనపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. రెడ్డి సాహెబ్ వ్యక్తం చేశారు.ఈనెల 4వ తేది దేశ ప్రదానమంత్రి ఎవరనేది స్పష్టంగా తెలుస్తుందని,కాంగ్రెస్ పార్టీ,మిత్ర పక్షాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయనే ధీమాను వ్యక్తం చేస్తూ శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎస్.కె.బాషా, మీనాకుమారి, సోమశేఖర్, గుర్రంకొండ మండల అధ్యక్షులు సమీరుద్దీన్, అన్వర్, మహబూబ్ పీర్,మొహమ్మద్ అలీ,అల్లాబక్ష్, ఖాసీం, ఈశ్వరమ్మ, శరత్ కుమార్ రెడ్డి, నాగరాజు, మస్తాన్, షాజహాన్ బాషా, సయ్యద్, సోనూ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మారిన పరిస్థితులు ఇండియా కూటమికి అనుకూలంగా వున్నాయన్నారు. అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీతో సహా దాని మిత్రపక్షాలు గెలుపొంది ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు.నేటి సాయంత్రం వెలువడే ఎగ్జిట్ పోల్స్ ఈ విషయాన్ని స్పష్టం చేస్తాయన్నారు.చీకటి రోజులు వెళ్ళి వెలుగులు విరజిమ్మే రోజులు వస్తాయని,రాహుల్ గాంధీనే ప్రధానమంత్రిని చేసుకోవాలని ప్రజలలో అత్యధికులు మద్దతుగా నిలబడ్డారన్నారు.10 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో వున్న పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, పాలించే నైతికత ఆ పార్టీకి లేదని ప్రజలు గుర్తించారన్నారు.కాంగ్రెస్ పార్టీ, ప్రాంతీయ పార్టీల ఇండియా కూటమి అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరూ ఎంతో కష్టపడ్డారని వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

### రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

కడప, మేజర్‌న్యూస్: కౌంటింగ్ ప్రక్రియ సజావుగా ప్రశాంతంగా జరిగి.. త్వరితగతిన ఫలితాలు వెల్లడి అయ్యేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లకు సూచించారు. శనివారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో.. సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు, పాటించవలసిన నిబంధనలపై.. నగర పాలక సంస్థ కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, డీఆర్వో గంగాధర్ గౌడ్ లతోకలిసి.. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కడప రిమ్స్ సమీపంలోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ, పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో సీసీ కెమెరాల నిఘాలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్నికల ప్రక్రియలో చివరి ఘట్టం అయిన ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని జూన్ 4వ తేదీన ఎంతో పటిష్టంగా పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అన్నిరకాల భద్రతా చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో చేస్తున్న ఏర్పాట్లు, కౌంటింగ్ హాల్స్ లేఅవుట్, కౌంటింగ్ ఏజెంట్ల అపాయింట్మెంట్ పద్ధతి, కౌంటింగ్ హాలులో పాటించాల్సిన నియమాలు, చెయ్యకూడని పనులు, ఈవీఎం, పోస్టల్ బ్యాలెట్, ఈటిపిబిఎస్ ఓట్ల లెక్కింపు విధానం, కౌంటింగ్ ఏజెంట్లుగా ఎవరిని నియమించాలి ? ఎంతమందిని నియమించాలి? ఫుడ్ అరేంజ్మెంట్స్, వాహనాల పార్కింగ్, కమ్యూనికేషన్, మీడియా ఫెసిలిటేషన్ సెంటర్, త్రీ లేయర్ సెక్యూరిటీ విధానం తదితర అంశాలలో తీసుకున్న చర్యలను అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లకు జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా వివరించారు. అనవసర అల్లర్లు, సమస్యలు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. గెలుపు ఓటములు సహజం. వాటిని సమభావంతో తీసుకోవాలన్నారు. జూన్ 4న ఉదయం 5 గంటలకు సిబ్బంది 3వ దశ రాండమైజేషన్ చేసి కౌంటింగ్ టేబుల్స్ అలాట్ చేయడం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటలకు స్ట్రాంగ్ రూములు తెరవడం జరుగుతుందని, 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్, 8:30 గంటలకు ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుందన్నారు. కౌంటింగ్ నాడు ఉదయం 7 గంటల లోపు ఏజెంట్లు అందరూ కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎట్టి పరిస్థితులలో మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవవన్నారు. ఇప్పటికే కౌంటింగ్ స్టాఫ్ కు మొదటి రాండమైజేషన్ పూర్తి చేసి విధులు కేటాయించడం జరిగిందన్నారు. జూన్ 2న రెండవ రాండమైజేషన్, అలాగే 4వ తేదీ కౌంటింగ్ రోజున ఉదయం 5 గంటలకు 3వ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

# విద్యను వ్యాపారంగా మార్చడం తగదు

### ప్రయివేటు విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలి
### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్



కడప ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్: అక్షరాలపై లక్షల వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు విద్య హక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ ప్రైవేట్ కార్పొరేట్ శక్తుల కాసులకు విద్యాశాఖ అధికారులు అమ్ముడు పోయరని జి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం. ఓబులేసు యాదవ్ మండిపడ్డారు గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమైక్య కార్యాలయం లో జిఆర్ఎస్ వైఎఫ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు దీనికి జి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సిద్ధిక్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా జిఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి ఎం ఓబులేసు యాదవ్,ఎన్ ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏటూరు లోకేష్ పి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ధారా గోపి, పి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిపి నాగేంద్ర,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సూర్య వంశీ యాదవ్, ఆర్ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కే భాస్కర్, జిఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి పవన్ కుమార్ లు మాట్లాడుతూ విద్యను వ్యాపారం చేసిన ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అనుమతి లేకుండా అక్రమ అడ్మిషన్ చేస్తున్న యాజమాన్యాలకి అమ్ముడు పోయరని ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కిన కార్పొరేంట్ విద్యాసంస్థలు పాఠశాల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాల అమ్మకానికి పెట్టారని వాపోయారు. కార్పొరేట్ యాజ మాన్యం విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్స్ ఫుల్ అయ్యాయని చెప్పడం విడ్డూరమన్నారు ఫీజు నియంత్రణ చేయడంలో విద్యాశాఖ అధికారులు విఫలం అయిందని ద్వజవెత్తారు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థ లు ఫీజులు పెంచాలంటే డిస్టిక్ ఫీ రెగ్యులేషన్ కమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జీవో నెంబర్ 42 చెబుతున్నప్పటికీ ఆ నిబంధనలకు విరుద్ధంగా, ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతున్నారని మండిపడ్డారు అడ్మిషన్ కోసం డొనేషన్లు 3500 నుంచి 6000 వరకు వసూలు చేస్తున్నారన్నారు ఎల్కేజీ విద్యార్థికి 31,000 ఫీజు విద్యార్థి తల్లిదండ్రుల రక్తాన్ని ఫీజుల రూపంలో జలగల్లా పిలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనిఫామ్స్, బుక్స్, ఇతర మెటీరియల్స్ విద్యా సంస్థలోనే అమ్మకానికి పెట్టినా విద్యా శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని చెప్పారు ఈ సమావేశంలో విద్యార్థి యువజన సంఘాల నేతలు సురేంద్ర, పవన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వీపర్లను దూషించిన బస్టాండ్ మేనేజరుపై చర్యలు తీసుకోవాలి

### డిపో మేనేజరుకు ఏఐటీయూసీ నాయకులు,స్వీపర్లు వినతి



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లి ఆర్టీసీ బస్టాండులో పారిశుద్ధ్య పనులు చేస్తున్న స్వీపర్లను అసభ్య పదజాలంతో దూషించి అవమానపరిచిన బస్టాండ్ మేనేజర్ రమణపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సీపీఐ నాయకులు మురళి, ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ సహయ కార్యదర్శి ముభారక్,మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల డిమాండ్ చేశారు. బస్టాండ్ మేనేజర్ రమణపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం మదనపల్లి ఆర్టీసీ వన్ డిపో మేనేజర్ వెంకటరమణా రెడ్డికి ఏఐటీయూసీ నాయకులు, స్వీపర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పగలు రాత్రి అతి తక్కువ వేతనంతో బస్టాండును శుభ్రం చేస్తున్న స్వీపర్లను బస్టాండ్ మేనేజర్ చులకనగా చూస్తూ వారి పర్సనల్ విషయాలను మాట్లాడుతూ లీవులు అడిగితే మహిళలు అని చూడకుండా అసభ్య పదజాలంతో మాట్లాడి బస్టాండులో ప్రజల ముందు అవమానం పరుస్తున్నాడని వారు ఆరోపించారు.గతంలో కూడా బస్టాండ్ మేనేజర్ రమణ ప్రవర్తనపై డిపో మేనేజరుకు చెప్పడం జరిగిందని ఆయనలో ఏమాత్రం మార్పు రాలేదని తక్షణమే అతనిపై చట్టరిత్య చర్యలు తీసుకోని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.స్వీపర్లకు నెలలో నాలుగు లీవులు ఇవ్వాలని,కాంట్రాక్టు విధానం రద్దు చేసి స్వీపర్లను ఆప్కాస్ లో చేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కమిటీ నాయకులు దేవా,ఏఐటీయూసీ నాయకులు మురళి బస్టాండ్ స్వీపర్లు పాల్గొన్నారు.

# కాన్సర్ నియంత్రణ మనందరి బాధ్యత

## డాక్టర్ వైయస్ఆర్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మరియు కడప సర్వజన ఆసుపత్రిల ఆధ్వర్యంలో పులివెందుల పట్టణం లోని డాక్టర్ వైయస్ఆర్ సర్వజన ఆసుపత్రి వైద్యులకు రెండు రోజుల పాటు నిర్వహించిన కాన్సర్ నియంత్రణ పై శిక్షణా కార్యక్రమంలో భాగంగా శనివారం ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ వైయస్ఆర్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ ప్రపంచ జనాభా లెక్కల ప్రకారం 2022లో భారతదేశంలో కొత్తగా క్యాన్సర్ కేసుల సంఖ్య 14 లక్షల 61 వేలు పై చిలుకుగా ఉంది, దాదాపు 10 లక్షల వరకు మృతి చెందారని, ప్రస్తుతం దాదాపు 38 లక్షల మంది కాన్సర్‌తో బాధ పడుతున్నట్లు నివేదికలు తెలుపుతున్నాయని,భారతదేశంలోని ప్రతి తొమ్మిది మందిలో ఒకరు తమ జీవితకాలంలో క్యాన్సర్ బారిన పడుతున్నారని ముఖ్యంగా, పురుషులలో ఊపిరితిత్తుల క్యాన్సర్ అత్యధిక స్థానంలో ఉంది, అయితే గర్భాశయం, రొమ్ము, నోటి క్యాన్సర్ లు మహిళల్లో అగ్రస్థానంలో ఉంది. బాల్య క్యాన్సర్లలో (0–14 సంవత్సరాలు), లింఫోయిడ్ లుకేమియా ప్రధాన స్థానంలో ఉంది అని, ఇది బాలుర లో 29.2% మరియు బాలికలలో 24.2%. 2020తో పోల్చితే 2025 నాటికి 12.8% క్యాన్సర్ శాతానికి పెరుగుతుందని అంచనా వేయబడింది. ఇలాంటి పరిస్థితులలో వైద్యులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగకరం ఈ శిక్షణ ద్వారా కాన్సర్ నిర్ధారణ పరీక్షలు అనుమానంగా ఉన్న రోగులకు ప్రతి ఒక్కరికి నిర్వహించేలా వైద్య బృందం చర్యలు తీసుకోవాలని, కాన్సర్ ను నియంత్రించవలసిన అవసరం ఎంతైనా ఉందని శిక్షణ పొందిన వైద్యులతో పేర్కొన్నారు. డాక్టర్ వైయస్ఆర్ సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాప్తి నియంత్రణ మార్గాల పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ ఆసుపత్రి కి వచ్చే రోగులకు పూర్తి ఉచితంగా నిర్వహించే ఈ కాన్సర్ నిర్ధారణ పరీక్షల ద్వారా క్యాన్సర్‌ను గుర్తించడంతో పాటు కాన్సర్ వ్యాప్తిని నియంత్రణకు మనవంతు బాధ్యతగా అందరం కలిసికట్టుగా కృషి చేద్దాం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో క్యాన్సర్ ముందస్తు నివారణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ జీవనప్రియ, ఇన్ ఛార్జ్ నోడల్ అధికారి డాక్టర్ కేశవ కుమార్, డాక్టర్ శంకర్ రెడ్డి,డాక్టర్ విగ్నేష్, డాక్టర్ వరలక్ష్మి,డాక్టర్ షాలిని,డాక్టర్ ప్రవీణ, డాక్టర్ దినకర్, డాక్టర్ నాగజ్యోతి, డాక్టర్ అనన్య, డాక్టర్ రజిని, డాక్టర్ హర్షిత, డాక్టర్ నవీన్, డాక్టర్ హరికృష్ణలు పాల్గొన్నారు.

# మదనపల్లె స్పిన్నింగ్ మిల్లు సొంతం చేసుకున్న తిరుపతి గిరిధర్ రెడ్డి



మదనపల్లె క్రైమ్ మేజర్‌న్యూస్ : మదనపల్లె స్పిన్నింగ్ మిల్లును తిరుపతికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త గిరిధర్‌రెడ్డి సొంతం చేసుకున్నాడు. సిటిఎం స్పిన్నింగ్ మిల్‌ను ఇటీవల ఆన్‌లైన్ వేలంలో రూ.39 కోట్లకు కొనుగోలు చేసారు. కొనుగోలు చేసిన పారిశ్రామికవేత్త మిల్లులో పనిచేసిన పర్మినెంట్ కార్మికులు సుమారు 308 మందికి చెల్లించాల్సిన రూ. 6.70 కోట్ల బకాయిల్లో రూ.4.51 కోట్లు కర్ణాటక లిక్విడేటర్ వద్ద డిపాజిట్ చేశారు. అందులో రూ.2.19కోట్లు చెక్కుల రూపంలో కార్మికులకు శనివారం స్థానిక స్పిన్నింగ్ మిల్ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చెక్కులను కార్మికులకు అందజేశారు. మిల్లు వద్ద నిర్వహించిన సమావేశంలో గిరిధర్‌రెడ్డి కార్మికులను చెక్కులను పంపిణీ చేసి మాట్లాడుతూ... కార్మికులకు చెల్లించాల్సిన ప్రావిడెంట్ ఫండ్‌కు సంబంధించి రూ.1.10 కోట్లు విజయవాడ ఏఆర్సీ బ్యాంకు లిక్విడేటర్ వద్ద డిపాజిట్ చేసామని తెలిపారు. కార్మికులకు చెల్లించాల్సిన బకాయి పూర్తిగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఎవరికి ఎలాంటి మోసం జరగదని తెలిపారు.

# కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఉపాధి హామీ పనులు నిలిపి వేయాలి





కలసపాడు, మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల కోడ్ నియమ నిబంధనలను దృష్టిలో ఉంచుకొని ఎన్ని ఉన్నా గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ఫలితాల ప్రక్రియ ముగిసే వరకు ఉపాధి హామీ కూలీల పనులను నిలిపి వేయాలని ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక జిల్లా అధ్యక్షుడు సీ.ఓబయ్య ,ఆంధ్ర ప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర వెల్ఫేర్ సెక్రెటరీ యోహాను, బాస్ సొసైటీ అప్నా జిల్లా కో ఆర్డినేటర్ శేఖర్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల దృష్ట్యా కౌంటింగ్ ప్రక్రియ ముగిసే వరకు జిల్లాలో ఉపాధి హామీ కూలీల మధ్య రాజకీయాలు పోటా పోటీగా నడుస్తున్న క్రమంలో గ్రామాల్లో రాజకీయ కక్షలు, కార్యణ్యాలు గ్రూపులు అధికంగా ఉండడంతో గ్రామీణ ప్రాంతాల్లో పని ప్రదేశాల్లో మా పార్టీ విజయం సాధిస్తుందని పోటీలో ఎవరు విజేత అని మా పార్టీ గెలుస్తుందని కొందరు, మా రాజకీయ%శీ% వస్తుందని ధీమా వ్యక్తం చేస్తారు.కూలీల మధ్య రాజకీయాలు మనస్పర్ధలు పార్టీల నాయకులు కార్యకర్తలు బెట్టింగులతో రెచ్చిపోయి గతంలో మాదిరిగా ప్రస్తుతం వారి వద్ద ఇనుప పనిముట్ల గడ్డపారలు, పారలు,చేతి కర్రలు తట్టలు కూడావారి ఇరు పార్టీలకు చెందిన వారు గర్షణలకు దారితీసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఉపాధి హామీ పనుల నిలిపి వేయాలని వారు కోరారు.

# ఎన్డీయే కూటమిదే అధికారం

## డా॥ బాల శివయోగీంద్ర మహరాజ్



కడప అర్బన్ మేజర్ న్యూస్: రానున్న 2024లో ఏపిలో ఎన్డీయే కూటమే అధికారంలోకి వస్తుందని టిడిపి ప్రభుత్వ పాలన వస్తుందని ఆధ్యాత్మిక తత్వ వేత్త , విశ్వశాంతి సంస్థ అధ్యక్షులు, హిందూ మత ప్రచార కర్త డా॥ బాల శివ యోగీంద్ర మహరాజ్ జ్యోష్యం చెప్పారు. శనివారం ఆయన నగరం లోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు తాను గత 2019లో బ్రహ్మం గారి మఠంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని చెప్పడం జరిగిందని అదే విధంగా కేంద్రంలో బీజేపీ మళ్ళీఅధికారంలోకి వస్తుందని మోదీ ప్రధాని అవుతారని చెప్పానన్నారు. ఈ సారి 2024లో టిడిపి, జనసేన, బిజెపి విడి విడిగా పోటీ చేసివుంటే మళ్లీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేదని అయితే ఈ మూడు పార్టీలు కూటమిగా ఏర్పడంతో టిడిపికి బలం చేకూరిందని చెప్పారు. టిడిపి అధికారంలోకి రావడానికి అవకాశం ఉందని చెప్పారు.

# ఎన్నికల కౌంటింగ్‌లో ఎలాంటి హింసకు తావివ్వరాదు

మొదటిపేజీ తరువాయి

అంశాలపై జిల్లా కలెక్టర్ డీఎస్పీలను అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రౌడీ షీటర్ల పై బైండోవర్ కేసులు విధించి ఎక్కడ కూడా హింసాత్మక చర్యలు జరగకుండా ముందస్తు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. నేడు ఎగ్జిట్ పోల్ వెలువడనున్న నేపథ్యంలో అక్కడక్కడ గొడవలు జరిగే అవకాశం ఉన్నందున పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండి శాంతిభద్రతలను కాపాడాలన్నారు. జిల్లాలో 144 సెక్షన్ అమలు అవుతోందని, ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.133 సెక్షన్ కింద రాళ్ళు, రప్పలు, కర్రలు లాంటి ఇతరులకు హాని కలిగించేవి ఎవరూ పెట్టుకోకూడదన్నారు. ఫైర్ క్రాకర్స్ ను పూర్తిగా నిషేధించాలని అమ్మిన కొన్న కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పెట్రోల్ బంకులందు డీజిల్, పెట్రోల్, బాటిళ్లకు పట్టకుండా పెట్రోల్ బంక్ యజమానులకు కఠినమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా ఎవరూ ప్రవర్తించరాదన్నారు. ఎన్నికల కౌంటింగ్ లో ఎలాంటి హింసకు తావివ్వరాదని ఎవరైనా ఎటువంటి హింస సృష్టించినా, సృష్టించాలని చూసినా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. లా అండ్ ఆర్డర్ ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవడానికి వీలు లేదన్నారు. కౌంటింగ్ ప్రక్రియ అత్యంత ముఖ్యమైనదని, ఇందుకోసం పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని, ప్రజ తీర్పును ఖచ్చితంగా స్వాగతించాలని, ఈ విషయం ప్రతి ఒక్కరూ గుర్తించి ఎటువంటి గొడవలు జరగకుండా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్, డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్వోలు, డీఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రౌన్ గ్రంథాలయానికి 500 పుస్తకాలు బహూకరణ



కడప ఎర్రముక్కుపల్లె మేజర్ న్యూస్: తిరుపతి నగరానికి చెందిన శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం రిటైర్డ్ ఎకనామెట్రిక్స్ ప్రొఫెసర్, ప్రముఖ కథా నవలా రచయిత డా లంకిపల్లె కన్నయ్య నాయుడు తన భార్య సరస్వతితో కలసి శనివారం న్యూ బాలాజీ కాలనీలోని తన స్వగృహంలో 500 పుస్తకాలను (300 తెలుగు పుస్తకాలు, 200 ఇంగ్లీషు పుస్తకాలు) సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గ్రంథాలయ సహాయకులు జి.హరి భూషణరావు, సిబ్బంది సి.నీలకంఠేశ్వర్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి మాట్లాడుతూ డా లంకిపల్లె కన్నయ్య నాయుడు బహూకరించిన అమూల్యమైన గ్రంథాల్లో బతుకుబాట, తొలకరి వానకు తడిసిన గుండె, జీవనం, తొలిసంధ్య, వ్యాయ దివాకరుడు, కవితా మంజరి, పినలగ్ర, చేరా అభినందన సంచిక, ఆరని దీపాలు (మహనీయుల జీవనరేఖలు), నెమలికన్ను, కలకత్తాకి దగ్గరలో, ప్రజాబంధు పాటూరి రాజగోపాల నాయుడు, బతుకు పుస్తకం, వ్యవసాయరంగము–కనీస మద్దతు ధరలు, అగ్రికల్చరల్ గ్రోత్ అండ్ పొటెన్షియల్ ఇన్ ఆంధ్రప్రదేశ్, అగ్రికల్చరల్ ప్రొడక్టివిటీ ఇన్ ఆంధ్రప్రదేశ్, సమ్ యాస్పెక్ట్స్ ఆఫ్ ఎర్రర్స్ ఇన్ వేరియబుల్స్ లీనియర్ మోడల్, ఇండస్ట్రియల్ గ్రోత్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ మొదలైన 8 ఎకనామెట్రిక్స్ సిద్ధాంత గ్రంథాలు, ట్రియాటైజ్ ఆన్ జస్ట్ ప్రైస్ పాలసీ, పీజంట్ ఎకానమీ సమ్ కాంట్రిబ్యూషన్స్ ఆఫ్ ఎన్.జి.రంగ, ఇండియన్ ఫైమైన్ కమీషన్ (1898), ఇండియన్ ఫైమైన్ కమీషన్ (1901), హాట్, ఫ్లాట్ అండ్ క్రౌడెడ్ తదితర గ్రంథాలు న్నాయ న్నారు.గ్రంథాలయానికి పుస్తకాలను బహూకరించిన డా లంకిపల్లె కన్నయ్య నాయుడును యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ఆచార్య చింతా సుధాకర్, రిజిస్ట్రార్ ఆచార్య వై.పి.వెంకటసుబ్బయ్య అభినందించారు.

# కమలాపురం ప్రొద్దుటూరు సబ్ జైలు విజిట్

కమలాపురం, మేజర్‌న్యూస్ : జాతీయ న్యాయసవాధికార సంస్థ న్యూఢిల్లీ గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు “కమలాపురం సబ్ జైలును,ప్రొద్దుటూరు సబ్ జైలు ను విజిట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జైలు పరిసరాలను, వసతి గదులను, వంటగదిని, టాయిలెట్స్ లను, రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఖైదీలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం మరియు ప్రొద్దుటూరు సబ్ జైల్ సూపర్ సూపరింటెండెంట్ లు ఖైదీలు పాల్గొన్నారు.

# ఆంజనేయుడి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా జీవించాలి

## ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా ఆకాంక్ష



మదనపల్లె, మేజర్‌న్యూస్ : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మదనపల్లి పట్టణంలో ఆంజనేయ స్వామి ఆలయాల్లో జరిగిన పూజా కార్యక్రమంలో ఉమ్మడి పార్టీల అభ్యర్థి మహమ్మద్ షాజహాన్ బాషా పాల్గొన్నారు. ఇందులో భాగంగా నీరుగట్టువారిపల్లి,కాట్లాటపల్లి రోడ్డు నందు వెలసిన శ్రీప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం తన చేతుల మీదుగా భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు.ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి దర్శనం భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ నమ్మకానికి ప్రతిరూపమైన ఆంజనేయుడి జయంతిని అత్యంత వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. ఆదర్శవంతమైన పాలనకు శ్రీరాముడు ఆయనకు నమ్మిన బంటుగా హనుమంతుడి పాత్ర అమోఘమని వాల్మీకి రామాయణంలో రచించడాని గుర్తుచేశారు. ఆ ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.అలాగే పట్టణంలోని వరాల ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాదెళ్ల విద్యాసాగర్, మోడెం సిద్ధప్ప,కమలామ్ర కృష్ణ,వెంకటనారాయణ, లక్ష్మీనారాయణ ,రాటకొండ శ్రీనివాసులు నాయుడు,షంషీర్,నాగూర్ వలి, నాగరాజు, బీడం గురునాథ్ యాదవ్ (చిప్పిలి),జీవీ నాయుడు,పూలకుంట్ల హరిబాబు మరియు టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎగ్జిట్ పోల్సా.. ఫాల్సా

మొదటిపేజీ తరువాయి

తప్పదని జూన్ 4 వరకు వేచి ఉండి అసలైన ఫలితాలు తెలుసుకోవాలని పలువురు ఇప్పటికే నిర్ణయించుకున్నారు. ఎంతో ఆసక్తిగా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఎదురుచూసిన ఎగ్జిట్ పోల్స్ లో కూడా స్పష్టమైన మెజార్టీ ఎవరికి ఇవ్వకుండా, ఎవరికి అనుకూలంగా ఉన్న పార్టీలకు వారు మద్దతు పలకడంతో నాలుగో తేదీ జరిగే లెక్కింపు అందరూ దృష్టి మరలింది. మొత్తానికి ఈ ఎగ్జిట్ పోల్స్ చూస్తుంటే వీటిని నమ్ముకుని ముందుకు వెళితే మాత్రం బెట్టింగ్ రాయల్ను భారీగా దెబ్బతినే అవకాశం ఉందని స్పష్టమవుతుంది.

### కేంద్రంలో ఎన్డీఏకే జై కొట్టిన అన్ని సంస్థలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్పష్టమైన సమాచారం అందించని సర్వే సంస్థలు, దేశంలో మాత్రం ఎన్డీఏ ప్రభుత్వానికి స్పష్టమైన సమాచారాన్ని ఇస్తూ, భారీ మెజార్టీని అందిస్తూ 350 సీట్లకు పైగా బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం సాధిస్తుందని అందరూ ఒకే మాట చెబుతుండడం విశేషం. నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం మరోసారి ఏర్పడబోతుందని, ప్రతిపక్ష పార్టీలు దరిదాపులో కూడా లేవని స్పష్టంగా ఎగ్జిట్ పోల్స్ లో తెలియజేశారు. అన్ని ఎగ్జిట్ పోల్స్ బిజెపికే స్పష్టమైన మెజార్టీతో అధికారంలోకి వచ్చిందని తెలియ జేయడంతో కేంద్రంలో నరేంద్ర మోడీ హ్యాట్రిక్ ప్రభుత్వం ఏర్పడబోతుందని బిజెపి నేతలు సంబరాలకు సిద్ధమవుతున్నారు.

### కొంచెం ఇష్టం కొంచెం కష్టం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హోరాహోరీగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి అనుకూలంగా కొన్ని సర్వే సంస్థలు, టిడిపికి అనుకూలంగా మరికొన్ని సంస్థలు ఎగ్జిట్ పోల్స్ ఇవ్వడంతో ఇరుపార్టీల నాయకులు 4వ తేదీ వరకు నిద్రలేని రాత్రులు గడపాల్సిందే. ఈ ఎగ్జిట్ పోల్స్ చూస్తే ఎవరు పార్టీకి అభిమానంతో వారు సర్వే చేశారని స్పష్టమవుతుంది. మరి ఈ ఎగ్జిట్ పోల్స్ ను ఆధారంగా చేసుకొని బెట్టింగ్లకు ముందుకెళ్తే మాత్రం కొంప కొల్లేరయ్యే అవకాశం మెండుగా ఉందనిపలువురు హెచ్చరిస్తున్నారు. మరి ఎగ్జిట్ పోల్స్ కోసం ఎక్సైట్ గా ఎదురు చూసిన పలు పార్టీల నాయకులు కార్యకర్తలు మాత్రం 1వ తేది సాయంత్రం వచ్చిన పోల్స్ తో ఢీలా పడిపోయి నాలుగవ తేదీ డైరెక్ట్ గా ఫలితాలనే చూద్దాములే అని సర్దుకుంటున్నారు. మొత్తానికి ఎగ్జిట్ పోల్స్ పరిస్థితిని చూస్తే ఇవి ఎగ్జిట్ పోల్సా లేక ఫాల్సా అనే అనుమానం స్పష్టంగా కలుగుతుంది. ఎందుకంటే ఈ సర్వే సంస్థలు ఎగ్జిట్ పోల్స్ వదలకముందే వైసిపి వారు కొన్ని సర్వే సంస్థల పేర్లు, టిడిపి వారు మరికొన్ని సర్వే సంస్థల పేర్లతో సోషల్ మీడియాలో మెజార్టీలతో సహా హల్చల్ చేయడంతో ఈ సర్వే సంస్థలు ఇచ్చిన సమాచారాన్ని పట్టించుకునే పరిస్థితి ప్రస్తుతానికి లేదు. ఎందుకంటే ఎవరూ కూడా స్పష్టమైన సమాచారం, మెజారిటీ ఇవ్వకుండా గాలిలో దీపంలా ఎవరికి నచ్చినట్లు వారు మెజార్టీ లెక్కలు కట్టేశారు. కానీ అందరి తలరాతలు మార్చే ఓటరు దేవుడు ఎవరి వైపు మొగ్గు చూపారో తెలియాలంటే నాలుగవ తేదీ వరకు వేచి ఉండవలసింది. పోల్స్ పేరుతో ఫాల్స్ నెంబర్లను చెబుతున్న వాటిని నమ్మకుండా నాలుగో తేదీ వరకు ప్రతి ఒక్కరు వేచి చూస్తే అసలైన ఫలితం స్పష్టమవుతుందని పలువురు తెలియజేస్తున్నారు.

## కారులో 1.5 కోట్లు నగదు స్వాధీనం

### సి కె దిన్నె పోలీసులు వెల్లడి

చింతకొమ్మదిన్నె, మేజర్ న్యూస్ : కారులో తరలిస్తున్న 1.5 కోట్ల నగదు ను పట్టుకున్నట్లు మండల సీఐ శంకర్ నాయక్ పేర్కొన్నారు, ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తమకు రాబడిన సమాచారం మేరకు స్థానిక మండల పరిధిలో జయరాజ్ గార్డెన్ నందు శుక్రవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా ప్రొద్దుటూరు నుండి తిరుపతి వైపు వెళ్తున్న ఏపీ జీరో ఫోర్ బి వై 62 33 నెంబర్ గల కారులో కోటి 50 లక్షల నగదు ఉందని ఆయన తెలిపారు, కారులో నగదును తరలిస్తున్న వ్యక్తి ప్రొద్దుటూరుకు చెందిన బంగారు వ్యాపారి తిరుమలయ్య తరలిస్తున్నట్టు ఇతను తిరుపతిలో స్థలం కొన్నాను స్థలానికి డబ్బులు కట్టేందుకు తీసుకెళ్తున్నానని చెప్పినట్లు వారు తెలిపారు, ఎలాంటి పత్రాలు లేకపోవడంతో వాటిని ట్రెజరీకి పంపినట్లు సిఐ పేర్కొన్నారు.

## అంజన్న సేవలో పట్టణ సీఐ శంకర్ రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్న్యూస్: పులివెందుల పట్టణంలోని పాత సంత మార్కెట్లో వెలసిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామిని శనివారం సాయంత్రం పులివెందుల అర్బన్ సీఐ శంకర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో అర్చకులు ప్రత్యేక పూజలు జరిపించి ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన ఆలయ నిర్వాహకులతో మాట్లాడుతూ గ్రామోత్సవానికి ఎక్కువ సమయం కేటాయించకుండా త్వరగా ముగించాలని డప్పు వాయిద్యాలు, బాణాసంచా కాల్చకుండా ఎటువంటి అల్లర్లు, ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా గ్రామోత్సవాన్ని నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, అంకాలమ్మ ఆలయ చైర్మన్ బ్యాటరీల ప్రసాద్, కమిటీ సభ్యులు చలమారెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను సద్వినియోగం చేసుకోండి



సుండుపల్లె, మేజర్న్యూస్ : సుండుపల్లి మండలంలోని సుండుపల్లి 2 రైతు భరోసా కేంద్రంలో వేరుశనగ విత్తన కాయల పంపిణీ కార్యక్రమాన్ని ఆకస్మికంగా జె డి ఏ శ్రీ చంద్ర నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియపరిచారు. వేరుశనగ విత్తన కాయలు తీసుకున్న ప్రతి ఒక్క రైతు కూడా ఈ-పంట నమోదు చేయించుకోవాలన్నారు. లేనియెడల విత్తనం ధర తిరిగి చెల్లించాలి. ప్రభుత్వ పథకాలకు అనర్హులు అవుతారని తెలియపరిచారు. రైతు భరోసా కేంద్రం సిబ్బంది వేరుశనగ విత్తనాల నాణ్యతను పరిశీలించి బాగుంటేనే దించుకోవాలని, లేనియెడల వెనక్కు పంపాలని ఆర్బికే సిబ్బంది వారికి సూచించడం జరిగినది. అధికారులు ఎటువంటి అలసత్వం వహించినా కూడా వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అయ్యిన శ్రీ చంద్ర నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో రమేష్ రాజు, ఆర్బికే సిబ్బంది మల్లికార్జున, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### అట్లూరు ఎస్.ఐ కేసిరాజు



అట్లూరు, మేజర్ న్యూస్: జూన్ 4వ తేదీన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అట్లూరు మండల ఎస్.ఐ. కేసిరాజు హెచ్చరించారు శనివారం ఎస్.ఐ. పత్రికా ప్రకటన విడుదల చేశారు. మండలంలో ఉండే వివిధ రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇరువర్గాల కేడర్ మొత్తం కూడా రోడ్ల మీదకు వచ్చి బాణ సంచాలు పేల్చడం లాంటివి ఎవరు కూడా చేయకూడదని అలా చేస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని కేసులు బుక్ చేసి రిమాండ్ కు తరలిస్తామని కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు జిల్లా మొత్తం జూన్ 6వ తేదీ వరకు 144 సెక్షన్ అమల్లో ఉందని ఎవరు కూడా గ్రామాల్లో అల్లర్లకు పాల్పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ప్రతి ఒక్కరూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా పోలీసులకు సహకరించాలని అట్లూరు మండల ఎస్.ఐ. కేసిరాజు తెలిపారు

## శ్రీ సౌమ్యనాథ స్వామి ని దర్శించుకున్న రాచమల్లు



ప్రొద్దుటూరు, మేజర్న్యూస్ : నందలూరులోని సుప్రసిద్ధ పుణ్యక్షత్రం అయిన సౌమ్యనాథ స్వామి ని సతీసమేతంగా వైసిపి అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్రెడ్డి, వై.యస్.ఆర్.సి.పి నాయకులు, దర్శించుకున్న తదితరుల నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు



ప్రొద్దుటూరు మేజర్న్యూస్: స్థానిక పట్టణంలో బాల బాలికల కల గ్రంథాలయం ఆద్వర్యంలో వసంతపేట మున్సి పల్ హైస్కూలు నందు శని వారం నిర్వహించిన సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ వైమానిక దళ ఎ.ఇ. వెంకట కొండయ్య, డ్రాయింగ్ మాస్టర్ సుభాష్ హజరై పోటీలు నిర్వహించారు. న్యాయనిర్ణేతగా డ్రాయింగ్ మాస్టర్ సుభాష వ్యవహరించారు. పోటీలలో 18 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయరాలు నిర్మల జ్యోతి గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్,హై స్కూల్ సిబ్బంది రెహమాన్ ఖాన్,సారమ్మలు, పాల్గొన్నారు.

## ఇంజనీర్ రాజశేఖర్ రెడ్డి సేవలు ప్రశంసనీయం

కడప వైవీయూ, మేజర్న్యూస్: యోగివేమన విశ్వవిద్యాల ఇంజనీర్ రాజశేఖర్ రెడ్డి సేవలు ప్రశంసనీయమని ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ కొనియాడారు. విశ్వవిద్యాలయానికి 2022 జూన్ 18వ తేదీన డిప్యూటేషన్ ప్రవేశించిన డీఈ రాజశేఖర్ రెడ్డి తన మాతృ సంస్థ అయిన నీటిపారుదల శాఖకు వెళుతున్న సందర్భంగా విశ్వవిద్యాలయం తరఫున శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సిలర్ చింతా సుధాకర్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి రెండేళ్ల కాలంలో విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేశారన్నారు. విశ్వవిద్యాలయానికి న్యాప్ ఏ గ్రేడ్ సందర్భంగా రహదారులు, నూతన పరిపాలనా భవనం వినియోగానికి అనుగుణంగా మార్పులు, సే నెట్ హాల్ అందుబాటులోకి తీసుకురావడం, వసతి గృహాలు, గెస్ట్ హౌస్ ఆధునికీకరణ పనులు చేసి ప్రగతికి తోడ్పడ్డారన్నారు. విశ్వవిద్యాలయ ప్రధాన ద్వారం వంటి నిర్మాణాలు ఆకర్షణీయంగా తయారు చేయించారని రిజిస్ట్రార్ ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య గుర్తు చేశారు. అనంతరం ఆయనను విశ్వవిద్యాలయం తరఫున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ రామచంద్రారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# చోరీ కేసులో దొంగ అరెస్ట్ నగలు స్వాధీనం



బద్వేలు మేజర్ న్యూస్: మండల పరిధిలోని బయనపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన చోరీ ఘటనకు సంబంధించి కేసులో గుమ్మల్ల వెంకట సుబ్బయ్య అనే వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి చోరికి గురైన సుమారు 195గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని బద్వేలు రూరల్ సీఐ విక్రమసింహ తెలిపారు. ఈ మేరకు స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై రవికుమార్‌తో కలసి సీఐ విక్రమసింహ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత నెల 26న రాత్రి బయనపల్లెకు చెందిన బసిరెడ్డి వసుంధర అనే మహిళ తన ఇంటి ఆరు బయట నిద్రిస్తుండగా, గుమ్మల్ల వెంకటసుబ్బయ్య,కుమార్ అనే వ్యక్తితో కలిసి ఇంటి తాళాలు తీసి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో వున్న సుమారు 195 గ్రాముల బంగారు నగలను అపహరించు కెళ్ళారన్నారు. బాధితురాలి పిర్యాదు మేరకు ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసి, చోరికి పాల్పడిన వారిని గుర్తించి ప్రథమ ముద్దాయి వెంకటసుబ్బయ్యను అరెస్టు చేసి అతని వద్ద నుంచి సుమారు 195గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, చోరీ కేసులో వున్న మరో దొంగ కుమార్ పరారీలో వున్నా డన్నారు. కాగా పట్టు బడిన వెంకటసుబ్బయ్యపై కడప కర్నూలు జిల్లాలో ఎర్రచందనం పలు కేసుల్లో ముద్దాయిగా వుండటం తోపాటు పిడి ఆక్ట్ కేసులో 9నెలల పాటు కడప సెంట్రల్ జైల్‌లొ వుండి ఇటీవలే బెయిల్ పై విడుదల య్యాడన్నారు. కేవలం 5రోజుల్లోనే కేసును ఛేదించిన సిఐ విక్రమసింహ,ఎస్సై రవికుమార్, ఏఎస్సైలు రామ్‌భూపాల్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పీసీలు అమరేశ్వరరెడ్డి మహ్మద్ రఫీ, బ్రహ్మంలతో పాటు ఇతర సిబ్బందిని ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని ఆంజనేయ స్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం పట్టణంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయం, తూర్పు ఆంజ నేయ స్వామి ఆలయం, కొత్త బస్టాండ్ వద్ద ఉన్నటువంటి ఆంజ నేయ స్వామి ఆలయం, కే. వెలమవారి పల్లెలోని ఆంజనేయస్వామి ఆలయాల లో హనుమ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వీటితో పాటు ఆయా గ్రామాలలోని ఆంజనేయస్వామి ఆలయాలలో ప్రత్యేకపూజ కార్యక్రమాలను నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి ఆంజనేయ స్వామి విగ్రహాలకు పంచామృతాభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించి, కాయ కర్పూరాలను సమర్పించి స్వామివారి కి పూజలు నిర్వహించారు. ఉదయం 11 గంటల నుంచి ఆంజనేయస్వామి ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. సాయంత్ర సమయంలో కొత్త బస్టాండ్ వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయం నుంచి ఆంజనేయస్వామి శోభాయాత్రకు పెద్ద ఎత్తున ఆంజనేయ స్వామి భక్తులు తరలివచ్చారు.

# హనుమాన్ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి



రామాపురం మేజర్ న్యూస్: అపార కరుణ,అంకిత భావం, సేవాతత్పరతకు ప్రతీక హనుమంతుడని ఎంఎల్‌ఏ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంఎల్‌ఏ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా శనివారం తమ స్వ గ్రామం రామాపురం మండలం సుద్దమల్ల గ్రామం యర్రమరెడ్డి గారిపల్లెలో హనుమంతునికి నిర్వహించిన అభిషేకం, ప్రత్యేక పూజలలో కుటుంభ సభ్యులతో కలసి శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజనీ పుత్రుడి ఆశీస్సులు ప్రజలందరికీ అందాలని, వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలును శ్రీకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి తెలిపారు.

# సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను సద్వినియోగం చేసుకోండి



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి మండలంలోని సుండుపల్లి 2 రైతు భరోసా కేంద్రంలో వేరుశనగ విత్తన కాయల పంపిణీ కార్యక్రమాన్ని ఆకస్మికంగా జెడిఏ శ్రీ చంద్ర నాయక్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ వేరుశనగ విత్తన కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియపరిచారు. వేరుశనగ విత్తన కాయలు తీసుకున్న ప్రతి ఒక్క రైతు కూడా ఈ-పంట నమోదు చేయించుకోవాలన్నారు. లేనియెడల విత్తనం ధర తిరిగి చెల్లించాలి. ప్రభుత్వ పథకాలకు అనర్హులు అవుతారని తెలియపరిచారు. రైతు భరోసా కేంద్రం సిబ్బంది వేరుశనగ విత్తనాల నాణ్యతను పరిశీలించి బాగుంటేనే దించు కోవాలని, లేనియెడల వెనక్కు పంపాలని ఆర్బికే సిబ్బంది వారికి సూచించడం జరిగినది. అధికారులు ఎటువంటి అలసత్వం వహించినా కూడా వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని జాయింట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ చంద్ర నాయక్ తెలియపరిచారు. కార్యక్రమంలో టెక్నికల్ ఏవో రమేష్ రాజు, ఆర్‌బికే సిబ్బంది మల్లికార్జున, రైతులు మొదలగువారు పాల్గొన్నారు.

## జగనన్న మరోసారి సీఎం కావాలని అన్నదానం



రాయచోటి,మేజర్ న్యూస్: వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ సీఎం గా, మిధున్ రెడ్డి రాజంపేట ఎంపీగా, గడికోట శ్రీకాంత్ రెడ్డి రాయచోటి నియోజక వర్గం ఎమ్మెల్యేగా మరోసారి ప్రమాణ స్వీకారం చేయాలన్నకోరికతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో స్థానిక దివానే సాహేబ్ దర్గా ప్రాంగణంలో 100 మంది పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం చేయడమైనది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు షేక్ దర్బార్ భాష యహియా బాషా పాల్గొన్నారు.

# ఏపిజిబి 19వ వార్షికోత్సవం సందర్భంగా రక్తదానం




ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కడప వారు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ 19 వ వార్షికోత్సవ సందర్భంగా రక్త దాన శిబిరాన్ని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ను గ్రామీణ ప్రాంతీయ కార్యాలయంచుట్టుపక్కల శాఖల సిబ్బంది సమ్యక్తంగా పాల్గొనడం జరిగింది. గ్రామీణ బ్యాంక్ చైర్మన్ సత్య ప్రకాష్ సింగ్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్మన్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ వ్యాపార నిర్వహణలో దేశంలోని అన్ని గ్రామీణ బ్యాంకుల కెళ్ళ ప్రగతి పథంలో ఉన్నది. డిపాజిట్లు రుణాలు కలిపి 46350 కోట్లు వ్యాపారాన్ని అదిగ మించింది. లాభా ర్జనలో నెంబర్ వన్ స్థానం లో నుంటూ స్వయం ప్రతిపత్తితో నిలబడినది ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అని తెలిపారు. ప్రతి సిబ్బంది ఖాతాడారులు రక్త దానం చేయయవలనని కోరినారు. 70 సార్లకు పైగా రక్తదానం చేసిన శివ శంకర్ రెడ్డి రెడ్ క్రాస్ సొసైటీ గారిని ప్రశంసించినారు. రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ ప్రసాద్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు చాలా ఉన్నతంగా ఉంటూ రక్తన్ని అవసరం ఐన వారికి అందు బాటులో ఉంచుతున్నదని తెలిపారు. ఒకరు రక్త దానం చేస్తే ముగ్గురి ప్రాణాలు నిలుపవచ్చని తెలిపారు.

# లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న బత్యాల



రాజంపేట మేజర్ న్యూస్ నంద్యాల జిల్లా బనగానపల్లి నియోజకవర్గం సంజామల మండలం పేరుసోమల గ్రామంలో శ్రీ విష్ణుకంటి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ కంబగిరి లక్ష్మీనరసింహ స్వామివారి 14వ వార్షికోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవానికి రాజంపేట నియోజక వర్గ మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల రాయుడు హాజరయ్యారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రాజంపేటలో టీడీపీ గెలుపు ఖాయం- సుగవాసి



రాజంపేట మేజర్ న్యూస్ : రాజంపేట టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి సుగువాసి ప్రసాద్ బాబు, ఒంటిమిట్ట టిడిపి ఇన్చార్జ్ సుగవాసి శ్రీనివాసులు ను ఒంటిమిట్ట మండలం టిడిపి నాయకులు శనివారం రాజంపేటలో కలిశారు. నాలుగోవ తేదీ నిర్వహించే కౌంటింగ్ పరిస్థితిలపై చర్చించినట్లు వారు తెలిపారు. రాజంపేటలో టిడిపి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ప్రణాళికాబద్ధమైన ఏర్పాట్లతో కౌంటింగ్ ప్రక్రియకు సిద్ధం.

### జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్, ఎస్పీ కృష్ణారావు

రాయచోటి, మేజర్‌న్యూస్ : ప్రణాళికాబద్ధమైన ఏర్పాట్లతో కౌంటింగ్ ప్రక్రియకు సిద్ధంగా ఉన్నామని, ఈనెల 6 వరకు విజయ ర్యాలీలు నిర్వహించరాదని జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎన్నికల అధికారి ఎం. అభిషిక్త్ కిషోర్, జిల్లా ఎస్పీ కృష్ణారావుతో కలిసి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.... ఎన్నికల ప్రక్రియలో చివరి ఘట్టమైన కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి అన్నమయ్య జిల్లాలో రాయచోటి లోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల నందు ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు మరియు రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గానికి కౌంటింగ్ ప్రక్రియ జరగనుందని, పుంగనూరు సెగ్మెంట్ కు చిత్తూరులో కౌంటింగ్ ప్రక్రియ జరగనుందని తెలిపారు. సాయి ఇంజనీరింగ్ కళాశాల నందు 6 అసెంబ్లీ నియోజకవర్గాలకు 6 కౌంటింగ్ హాల్స్, ఒక పార్లమెంట్ నియోజకవర్గానికి ఆరు ఈవీఎం కౌంటింగ్ హాల్స్ మరియు ఒక పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ హాలులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.